http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

శుక్రవారం 15 మే 2026

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828

## 16 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఎస్ఐఆర్ మూడో దశ

- మే 30 నుంచే అమలు : ఈసీ
- ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా 16 రాష్ట్రాలు, మూడు కేంద్రపాలిత ప్రాంతాల్లో మూడో దశ ఎస్ఐఆర్
- మే 30 నుంచి దశలవారీగా చేపట్టనున్న ప్రక్రియ
- మూడో దశలో దాదాపు 36.73 కోట్ల మంది ఓటర్ల వివరాల పరిశీలన




## నీట్ క్వశ్చన్ పేపర్‌కు రూ.5 లక్షలు
## విద్యార్థులతో నిందితుల డీల్!?

- నీట్-యూజీ 2026 పేపర్ లీక్ కేసును విచారిస్తున్న కొద్దీ సంచలన విషయాలు బయటకు
- స్థానికంగా డాక్టర్‌గా చలామణి అవుతోన్న శుభం, ఒక్క రోజు కూడా వైద్యకళాశాలకు వెళ్లకపోవడం గమనార్హం






## మరింత పెరగనున్న ఎండల తీవ్రత

- రేపటి నుంచి ఆ జిల్లాకు రెడ్ అలర్ట్ జారీ
- తెలంగాణలో ఎల్లుండి నుంచి మరింత పెరగనున్న ఎండలు
- ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఎండల ప్రభావం అధికంగా ఉంటుందన్న ఐఎండీ
- గత రెండు మూడు రోజులుగా బంగాళాఖాతంలో గుర్తించదగ్గ అల్పపీడనం
- దీనికి అనుసంధానంగా రాష్ట్ర సరిహద్దుల్లో ద్రోణి ప్రభావం



## ఇంటర్ విద్యలో సమూలాల మార్పులు

- ఫస్ట్ ఇయర్‌లో ప్రాక్టికల్స్ సహా కీలక మార్పులు ఇవే
- ఇంటర్మీడియట్ విద్యలో మార్పులు
- ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీలో ఫస్టియర్‌లోనూ ప్రాక్టికల్స్
- గణితంలో 75కు బదులు 60 మార్కులకు ఫైనల్ పరీక్షలు
- ఫస్టియర్‌లో 15 మార్కులు, సెకండియర్‌లో 15 మార్కులకు ప్రాక్టికల్స్

# మోదీ పొదుపు మంత్రం

**వాహన కాన్వాయ్‌ను తగ్గించుకోనున్న సీఎం రేవంత్ రెడ్డి**





- చమురు వినియోగంపై పొదుపు పాటించాలని ప్రధాని మోదీ పిలుపు
- ఆ దిశగా పలు రాష్ట్రాల ముఖ్యమంత్రుల చర్యలు
- తన వాహన కాన్వాయ్‌ను కూడా తగ్గించాలని అధికారులకు సూచించిన సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్

చమురు పొదుపు విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపు మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఒక ముందడుగు వేసినట్లు తెలుస్తోంది. ఆయన తన కాన్వాయ్‌లోని వాహనాలను అవసరాన్ని బట్టి తగ్గించాలని అధికారులకు సూచించినట్లు సమాచారం. ఇందుకు అనుగుణంగా ఇంటిలిజెన్స్ ఉన్నతాధికారులు కసరత్తు ప్రారంభించారు. అయితే - మిగతా3లో

## కేంద్ర ప్రభుత్వం పారదర్శక దర్యాప్తు చేపట్టాలి

- నీట్ పేపర్ లీక్‌పై సీఎం రేవంత్‌రెడ్డి రియాక్షన్
- వ్యవస్థ వైఫల్యాలతో అమాయక విద్యార్థులు నష్టపోకూడదు
- పోటీ పరీక్షలు అవకాశాలకు మార్గం కావాలి గానీ భయానికి కాదు



## సంక్షోభాల నివారణలో బ్రిక్స్ నిర్మాణాత్మక పాత్ర

- ఉగ్రవాదంపై కనికరం అస్సలొద్దు: ఎస్ జైశంకర్
- ప్రపంచ స్వరూపం మారుతున్న వేళ బ్రిక్స్ సమావేశానికి ప్రాధాన్యం
- కొత్త సవాళ్లతో అనేక దేశాల ఆందోళన.. సైనిక ఘర్షణలకు బదులు శాంతి చర్చలకు ప్రాధాన్యమివ్వాలి
- బ్రిక్స్ విదేశాంగ మంత్రుల సదస్సులో ఎస్ జైశంకర్ స్వాగతోపన్యాసం

## శబరిమల కేసులో తీర్పు రిజర్వ్ చేసిన సుప్రీంకోర్టు



- మే 29లోపు లిఖితపూర్వక వాదనలకు అనుమతి
- అయ్యప్ప ఆలయంలో మహిళలపై వివక్ష అంశంపై ముగిసిన వాదనలు
- మే 29లోపు లిఖితపూర్వక వాదనలు సమర్పించవచ్చన్న సుప్రీంకోర్టు

### ఫార్ములా ఈ రేసు కేసులో కేటీఆర్‌కు
## ఏసీబీ కోర్టు సమన్లు



- జులై 31న విచారణకు హాజరవ్వాలని కేటీఆర్‌కు సమన్లు
- ఫార్ములా ఈ-కారు కేసును విచారణకు స్వీకరించిన హైకోర్టు
- కేటీఆర్, అర్వింద్‌కుమార్, బీఎల్ఎన్‌రెడ్డికి ఏసీబీ కోర్టు సమన్లు
- జులై 31న విచారణకు హాజరు కావాలని ఏసీబీ కోర్టు ఆదేశం

హైదరాబాద్

ఫార్ములా ఈ కార్ రేసు కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, అర్వింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డికి ఏసీబీ కోర్టు సమన్లు జారీ చేసింది. జులై 31న విచారణకు హాజరు కావాలని కోర్టు ఆదేశించింది. ఇప్పటికే ఫార్ములా ఈ కారు కేసులో ఏసీబీ ఛార్జిషీటు వేసింది. ఏ1- కేటీఆర్, ఏ2- అర్వింద్‌కుమార్, ఏ3- బీఎల్ఎన్‌రెడ్డి, ఏ4- కన్సల్టెంట్ కిరణ్ మల్లేశ్వర్రావు, ఏ5గా ఎఫ్ఈఓ సంస్థను - మిగతా3లో



## రాహుల్ గాంధీ ఆదాయం, విదేశీ పర్యటనల ఖర్చుల్లో వ్యత్యాసం ఉంది

- ఆరోపణలను ఖండించిన కాంగ్రెస్
- గత 22 ఏళ్లలో రాహుల్ గాంధీ 54 విదేశీ ట్రిప్పులు
- ఈ పర్యటనల మొత్తం ఖర్చు రూ.60 కోట్లు
- ఆస్తుల విలువ రూ. 20.39 కోట్లే
- బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి సంబిత్ పాత్ర

# లైఫ్ సైన్సెస్ రంగంలో తెలంగాణ

- రెండేళ్లలో రూ. 84 వేలకోట్లు!
- ఇది రాష్ట్ర చరిత్రలోనే అత్యంత వేగవంతమైన విస్తరణగా నిలిచింది
- తెలంగాణాలో 2016 నుంచి జీవశాస్త్ర రంగం దాదాపు మూడు రెట్లు అభివృద్ధి చెందింది
- ప్రపంచంలోని అగ్రశ్రేణి లైఫ్ సైన్సెస్ క్లస్టర్‌లలో ఒకటిగా హైదరాబాద్ నిలిచింది



హైదరాబాద్

గత రెండేళ్లలో రూ.84,000 కోట్లకు పైగా పెట్టుబడుల మద్దతుతో, తెలంగాణ జీవ శాస్త్రాల పర్యావరణ వ్యవస్థ సుమారు 145 బిలియన్ డాలర్ల విలువను చేరుకోవడం ద్వారా ఒక చారిత్రాత్మక మైలురాయిని సాధించింది. ఇది రాష్ట్ర చరిత్రలోనే అత్యంత వేగవంతమైన విస్తరణగా నిలిచింది. పరిశ్రమలు, వాణిజ్య శాఖల మంత్రి డి. శ్రీధర్ బాబు అధ్యక్షతన జరిగిన తెలంగాణ లైఫ్ సైన్సెస్ ఫౌండేషన్ (టిఎల్ఎస్ఎఫ్) 7వ బోర్డు సమావేశంలో ఈ పరివర్తనాత్మక పురోగతిని ప్రముఖంగా ప్రస్తావించారు. టిఎల్ఎస్ఎఫ్ సీఈఓ శక్తి ఎం. నాగప్పన్, తన దశాబ్ద కాల పదవీకాలంలో ఈ రంగం సాధించిన వృద్ధిపై సవివరంగా ప్రజెంటేషన్ ఇచ్చారు. గౌరవనీయ ముఖ్యమంత్రి శ్రీ ఏ. రేవంత్ రెడ్డి మరియు గౌరవనీయ పరిశ్రమలు, వాణిజ్య శాఖల మంత్రి డి. శ్రీధర్ బాబుల శక్తివంతమైన నాయకత్వంలో గడిచిన రెండేళ్లు ఒక కీలక మలుపు అని ఆయన నొక్కి చెప్పారు. తెలంగాణాలో 2016 నుంచి జీవశాస్త్ర రంగం దాదాపు మూడు రెట్లు అభివృద్ధి చెందింది. దీనితో ఫార్మాస్యూటికల్స్, బయోటెక్నాలజీ, మెడికల్ - మిగతా3లో



## కేరళ ముఖ్యమంత్రిగా సతీశన్

- 11 రోజుల తర్వాత వీడిన సస్పెన్స్
- కేరళ సీఎల్పీ నేతగా సతీశన్‌ను ఎంపిక చేసిన కాంగ్రెస్ అధిష్ఠానం
- 11 రోజుల మథనం తర్వాత సీఎం పేరు ప్రకటించిన కాంగ్రెస్ అధిష్ఠానం

# రాహుల్ గాంధీ ఆదాయం, విదేశీ పర్యటనల ఖర్చుల్లో వ్యత్యాసం ఉంది

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విదేశీ పర్యటనలపై బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి సంబిత్ పాత్ర సంచలన ఆరోపణలు చేశారు. రాహుల్‌కు ఏటా వచ్చే వార్షిక ఆదాయాలకు, ఆయన విదేశీ పర్యటనలకు చేస్తున్న ఖర్చులకు మధ్య స్పష్టమైన వ్యత్యాసం ఉందన్నారు. ఫారిన్ పర్యటనల్లో ఖర్చు చేస్తున్న నిధుల మూలాలను రాహుల్ వెల్లడించాలని సంబిత్ పాత్ర డిమాండ్ చేశారు. గురువారం దిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాహుల్ గాంధీ గత 22 ఏళ్లలో 54 విదేశీ ట్రిప్పులకు వెళ్లారని, వాటి మొత్తం ఖర్చు రూ.60 కోట్ల దాకా అయిందన్నారు. కానీ కాంగ్రెస్ అగ్రనేత గత పదేళ్లలో ఫైల్ చేసిన ఎన్నికల అఫిడవిట్లలో ప్రకటించిన వార్షిక ఆదాయాలన్నీ కలుపుకున్నా రూ.11 కోట్లకు మించి ఉండవని సంబిత్ పాత్ర తెలిపారు. ఈ ఆరోపణలపై కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి (కమ్యూనికేషన్స్) జైరాం రమేశ్ మండిపడ్డారు. మోదీ సర్కారు వైఫల్యాల నుంచి ప్రజల చూపును మళ్లించడానికి, కేంద్ర మంత్రి పదవి కోసమే సంబిత్ పాత్ర ఇలాంటి ఆరోపణలు చేశారని విమర్శించారు.



### రూ. 20.39 కోట్ల ఆస్తులకు, రూ. 60 కోట్ల ఖర్చులకు పొంతనేది?

"రాహుల్ గాంధీ ఎన్నికల అఫిడవిట్ల ప్రకారం, 2004లో ఆయన మొత్తం ఆస్తుల విలువ రూ. 55.38 లక్షలు. 2024 నాటికి మొత్తం ఆస్తుల విలువ రూ. 20.39 కోట్లకు పెరిగింది. అంటే గత 22 ఏళ్లలో (2004 నుంచి 2026 వరకు) ఆస్తుల విలువ రూ. 55.38 లక్షల నుంచి రూ. 20.39 కోట్లకు చేరింది. సరిగ్గా ఇదే 22 ఏళ్ల వ్యవధిలో రాహుల్ గాంధీ 54 విదేశీ పర్యటనలకు దాదాపు రూ. 60 కోట్లను ఖర్చు చేశారు. రూ. 20.39 కోట్ల ఆస్తులకు, రూ. 60 కోట్ల విదేశీ పర్యటనల ఖర్చులకు లెక్క సరిపోవడం లేదు. ఈ విదేశీ పర్యటనలకు ఎవరు నిధులను సమకూర్చారో రాహుల్ గాంధీ, కాంగ్రెస్ వెల్లడించాలి" అని బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి సంబిత్ పాత్ర డిమాండ్ చేశారు.

### 'రహస్య పర్యటనలపై వివరణ ఇవ్వాలి'

"రాహుల్ గాంధీ తన అనేక విదేశీ పర్యటనల వివరాలను వెల్లడించలేదు. ఈ రహస్య పర్యటనలపై వివరణ ఇవ్వాల్సిన బాధ్యత కాంగ్రెస్ అగ్రనేతకు ఉంది. ఇది చట్టపరమైన ప్రశ్నలను లేవనెత్తుతోంది. ఎఫ్‌సీఆర్ఏ నిబంధనల ప్రకారం ఏ ఎంపీ, న్యాయమూర్తి లేదా ప్రభుత్వ అధికారి విదేశీ పర్యటనలకు ఏదైనా ఏజెన్సీ నిధులను సమకూరిస్తే ప్రభుత్వం, హోం వ్యవహారాల శాఖ నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాలి. ఒకవేళ వ్యక్తిగత ఖర్చుతో ఏదైనా విదేశీ పర్యటనకు వెళితే, దాన్ని ఆదాయపు పన్ను రిటర్న్‌లో వెల్లడించాలి. మీరు విదేశాల్లో ఏదైనా బహుమతి అందుకున్నా లేదా మీపై వెల్లడి చేయని విధంగా డబ్బును ఖర్చు చేసినా, అది బ్లాక్ మనీ యాక్ట్ 2015 నిబంధనల పరిధిలోకి వస్తుంది. రాహుల్ తన విదేశీ పర్యటనల కోసం హోం శాఖ నుంచి ముందస్తు అనుమతిని పొందారా? ఆ పత్రాలు ఎక్కడ ఉన్నాయి? ఆయన ఆదాయపు పన్ను వివరాలను వెల్లడించారా?" అని సంబిత్ పాత్ర ప్రశ్నలు సంధించారు.

### 'మస్కట్ పర్యటన దృశ్యాలను అందించాలి'

"2025 సెప్టెంబరులో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు సీఆర్పీఎఫ్ ఒక లేఖ రాసింది. 2024 డిసెంబరు నుంచి 2025 సెప్టెంబరు మధ్య కాలంలో రాహుల్ గాంధీ చేసిన ఆరు అప్రకటిత విదేశీ పర్యటనలపై సీఆర్పీఎఫ్ అభ్యంతరాలు వ్యక్తం చేసింది. ఈ పర్యటనలన్నీ ఎస్పీజీ రక్షణకు సంబంధించిన ఎల్లో బుక్ నిబంధనలను ఉల్లంఘించి జరిగాయి. అందువల్ల ఇది అత్యంత ఆందోళనకరమైన అంశమని లేఖలో సీఆర్పీఎఫ్ పేర్కొంది. 2026 మే 3న రాత్రి ఒమన్‌లోని మస్కట్‌లో రాహుల్ చేసిన వ్యక్తిగత పర్యటనకు సంబంధించిన దృశ్యాలను అందించాలని మేం కోరుతున్నాం. మస్కట్‌లో తనకు ఆతిథ్యం ఇచ్చిన వారి వివరాలను కానీ, పర్యటన ప్రణాళికను కానీ కాంగ్రెస్ అగ్రనేత వెల్లడించలేదు. ఇంతకీ ఆయనను అక్కడికి ఎవరు ఆహ్వానించారు? ఎఫ్‌సీఆర్ఏ సెక్షన్ 6 కింద ఎలాంటి అనుమతినీ తీసుకోకుండా చేసిన పర్యటన అది" అని సంబిత్ పాత్ర వెల్లడించారు.

### 'భారత ప్రభుత్వం రాహుల్‌ను వదిలిపెట్టదు'

"ఒమన్ టూర్ సమాచారం రుజువైతే, అది ఎల్లో బుక్ భద్రతా నిబంధనలను ఉల్లంఘించి జరిగిన ఏదో విదేశీ పర్యటన అవుతుంది. భవిష్యత్తులో దేశానికి ప్రధానమంత్రి కావాలని ఆకాంక్షిస్తున్న రాహుల్, రహస్య విదేశీ పర్యటనలు చేస్తుండటం తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తుతోంది. ఇంతకీ ఆయన ఏ ఉద్దేశంతో ఒమన్‌కు వెళ్లారు? అక్కడ ఎవరిని కలిశారు? అక్కడ దేశానికి వ్యతిరేకంగా ఏం మాట్లాడారు? ఎలాంటి కుట్ర పన్నారు? అనేది బయటపడాలి. భారత ప్రభుత్వం రాహుల్‌ను వదిలిపెట్టదు. ఇది నూతన భారతదేశం. ప్రతిచోటా కెమెరాలు అమర్చి ఉన్నాయి. ప్రతీదీ లెక్కలోకి తీసుకుంటున్నారు. మేం ఈరోజు కేవలం ఒక చిన్న లెడ్జర్‌ను మాత్రమే విడుదల చేశాం. లెక్కలేనన్ని పత్రాలు, వాస్తవాలు అందుబాటులో ఉన్నాయి. రాహుల్ గాంధీని వదిలిపెట్టరు" అని సంబిత్ పాత్ర పేర్కొన్నారు.

### ఆర్థిక పతనం నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికే : కాంగ్రెస్

మోదీ హయాంలో జరుగుతున్న దేశ ఆర్థిక పతనమనే అసలు సమస్య నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికే రాహుల్ విదేశీ పర్యటనల అంశాన్ని బీజేపీ లేవనెత్తిందని కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి (కమ్యూనికేషన్స్) జైరాం రమేశ్ విమర్శించారు. కేంద్ర మంత్రి పదవి రేసులో ఉండాలనే తాపత్రయంతోనే బీజేపీ నేత సంబిత్ పాత్ర ఈ అంశాన్ని లేవనెత్తారని మండిపడ్డారు. ఇందుకోసం సంబిత్ పాత్ర కాస్త బెటర్ టాపిక్స్‌ను ఎంపిక చేసుకుంటే మంచిదని ఆయన హితవు పలికారు.

### విశ్వగురువు వాదనలు బట్టబయలయ్యాయి!

"రాజీపడిన ప్రధానిగా మోదీ వ్యవహరిస్తున్నారు. ఈ విషయం దేశంతో పాటు విదేశాల్లోనూ బట్టబయలైంది. తాను విశ్వగురువు అని ప్రధాని మోదీ చేస్తున్న వాదనలు కూడా పంక్చర్ అయ్యాయి. ఆయన నిత్యం చైనాకు లొంగిపోతున్నారు. వీటన్నింటి నుంచి దేశ ప్రజల దృష్టిని మళ్లించడానికే బీజేపీ నేతలు ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారు. కేంద్ర మంత్రి పదవి రేసులో ఉండేందుకే, రాహుల్ గాంధీ గత విదేశీ పర్యటనల అంశాన్ని సంబిత్ పాత్ర భుజాలకు ఎత్తుకున్నారు" అని జైరాం రమేశ్ ధ్వజమెత్తారు.

### బీజేపీ నాయకులందరి పర్యటనల వివరాలు వెల్లడిస్తారా?

"ఉద్యోగాలు, రైతులు, మణిపుర్, చైనాపై మన దేశ ప్రజలు సమాధానాలను కోరుకుంటున్నారు. ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీపై రోజూ దుష్ప్రచారం చేయడం మానేసి, బీజేపీ ముందుగా నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, సరిహద్దు వైఫల్యాలు, బలహీనపడుతున్న ఆర్థిక వ్యవస్థపై ప్రశ్నలకు సమాధానం చెప్పాలి. ఒకవేళ ఆకస్మిక విదేశీ పర్యటనలు నేరమైతే, ప్రధాని మోదీ, బీజేపీ నాయకులందరి విదేశీ పర్యటనలు, ప్రతినిధి బృందాల పూర్తి వివరాలను బీజేపీ వెల్లడిస్తుందా" అని ప్రశ్నిస్తూ కాంగ్రెస్ నేత మాణిక్కం ఠాగూర్ ట్వీట్ చేశారు.

# 16 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఎస్ఐఆర్ మూడో దశ

ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్)మూడో దశకు సంబంధించి ఎన్నికల సంఘం (ఈసీ) కీలక ప్రకటన వెలువరించింది. ఆంధ్రప్రదేశ్?, తెలంగాణ సహా 16 రాష్ట్రాలు, మూడు కేంద్రపాలిత ప్రాంతాల్లో మే 30 నుంచి దశలవారీగా చేపట్టనున్నట్లు గురువారం తెలిపింది. దిల్లీ, ఒడిశా, మిజోరం, సిక్కిం, మణిపూర్, ఉత్తరాఖండ్, ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, హరియాణా, చండీగఢ్, తెలంగాణ, పంజాబ్, కర్ణాటక, మేఘాలయ, మహారాష్ట్ర, ఝార్ఖండ్, నాగాలాండ్, త్రిపుర, దాద్రానగర్ హవేలి, డామన్ దయ్యూలో మూడో దశ ఎస్ఐఆర్ ప్రక్రియ జరగనుంది. అయితే, మంచు ప్రభావిత ప్రాంతాలైన హిమాచల్ ప్రదేశ్, జమ్ము కశ్మీర్, లద్ధాఖ్ ప్రాంతాల్లో వాతావరణాన్ని దృష్టిలో ఉంచుకుని ఎస్ఐఆర్ షెడ్యూల్‌ను తర్వాత ప్రకటిస్తామని పేర్కొంది.

### మూడో దశలో దాదాపు 36.73 కోట్ల మంది ఓటర్ల వివరాల పరిశీలన

ఎస్ఐఆర్ మూడో దశలో భాగంగా 3.94 లక్షల మందికి పైగా బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓ)లు ఇంటింటికీ వెళ్లి దాదాపు 36.73 కోట్ల మంది ఓటర్ల వివరాలను పరిశీలించనున్నారు. వీరికి రాజకీయ పార్టీలు నియమించిన 3.42 లక్షల బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏ)లు సహకరించనున్నారు. అయితే, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ పారదర్శకంగా ఉండేందుకు రాజకీయ పార్టీలు ప్రతి పోలింగ్ బూత్‌కు తప్పనిసరిగా బీఎల్ఏలను నియమించాలని ఎన్నికల సంఘం కోరింది.




మరోవైపు, మూడో దశ షెడ్యూల్‌ను రాష్ట్రాల వారీగా ఎన్నికల సంఘం ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, హరియాణా, చండీగఢ్ ప్రాంతాల్లో జూన్ 15 నుంచి జులై 14 వరకు బీఎల్?ఓలు ఇంటింటిటి వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలించనున్నారు. అనంతరం జులై 21న ముసాయిదా జాబితా విడుదల చేస్తారు. ఆగస్టు 20 వరకు అభ్యంతరాలు స్వీకరించి, సెప్టెంబర్ 22న తుది జాబితా విడుదల చేయనున్నారు.

### తెలంగాణ విషయానికొస్తే!

ఇక, తెలంగాణ, పంజాబ్ రాష్ట్రాల్లో జూన్ 25 నుంచి జులై 24 వరకు బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లనున్నారు. జులై 31న ముసాయిదా జాబితా విడుదల చేసి, అక్టోబర్ 1న తుది జాబితా ప్రకటించనున్నారు. కర్ణాటక, మహారాష్ట్ర, దిల్లీ, ఝార్ఖండ్, మేఘాలయ రాష్ట్రాల్లో జూన్ 30 నుంచి జులై 29 వరకు పరిశీలన కొనసాగుతుంది. అక్టోబర్ 7న తుది ఓటరు జాబితా విడుదల కానుంది. అలాగే, నాగాలాండ్‌లో ఆగస్టు 16 నుంచి సెప్టెంబర్ 14 వరకు పరిశీలన ఉండగా, నవంబర్ 22న తుది జాబితా విడుదల చేస్తారు. త్రిపురలో సెప్టెంబర్ 15 నుంచి అక్టోబర్ 14 వరకు ఇంటింటి పరిశీలన జరగనుంది. డిసెంబర్ 23న తుది జాబితా విడుదల చేయనున్నారు. ఒడిశా, మిజోరం, సిక్కిం, మణిపూర్ రాష్ట్రాల్లో జూన్ 28 వరకు ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలించనున్నారు. జులై 5న ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేసి, ఆగస్టు 4 వరకు అభ్యంతరాలు స్వీకరించను న్నారు. అనంతరం తుది జాబితా సెప్టెంబర్ 6న విడుదల కానుంది. అదేవిధంగా, దాద్రా నగర్ హవేలీ, దామన్ అండ్ దయ్యూ కేంద్ర పాలిత ప్రాంతాల్లో జూన్ 4 నుంచి జూలై 3 వరకు బీఎల్?ఓలు ఇంటింటిటిక వెళ్లి పరిశీలించున్నారు. అనంతరం ఓటర్ల తుది జాబితాను సెప్టెంబర్ 11న ప్రకటించనున్నారు. ఉత్తరాఖండ్‌లో జూన్ 8 నుంచి జులై 7 వరకు బీఎల్ఓల పరిశీలన జరిగి, సెప్టెంబర్ 15న తుది ఓటరు జాబితా విడుదల చేయనున్నారు.

### ఆ రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ ప్రక్రియ కంప్లీట్!

కాగా, బిహార్, బంగాల్, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి, ఉత్తర్?ప్రదేశ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, గుజరాత్, ఛత్తీస్‌గఢ్, గోవా, అండమాన్ నికోబార్ దీవులు, లక్షద్వీప్‌లలో ా×= ప్రక్రియ ఇప్పటికే పూర్తయింది. ఇప్పటివరకు జరిగిన తొలి రెండు దశల్లో 13 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో దాదాపు 59 కోట్లకు పైగా ఓటర్ల వివరాలను సేకరించినట్లు ఈసీ పేర్కొంది. ఆ దశల్లో 6.3 లక్షల బీఎల్‌ఓలు, 9.2 లక్షల బీఎల్?ఏలు పాల్గొన్నట్లు వెల్లడించింది.

# సంక్షోభాల నివారణలో బ్రిక్స్ నిర్మాణాత్మక పాత్ర

దిల్లీలోని భారత్ మండపంలో గురువారం ప్రారంభమైన 2026 బ్రిక్స్ విదేశాంగ మంత్రుల సదస్సులో భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ స్వాగతోపన్యాసం చేస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. సైనిక ఘర్షణలు, ఆర్థిక అనిశ్చితులు, వాణిజ్య అవరోధాలు, సాంకేతికత సవాళ్లు, వాతావరణ మార్పులు ప్రపంచ స్వరూపాన్ని మార్చేస్తున్న ప్రస్తుత తరుణంలో ఈ సమావేశానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని ఆయన తెలిపారు. అంతర్జాతీయ సంక్షోభాల నివారణలో బ్రిక్స్ కూటమి నిర్మాణాత్మకంగా, స్థిరత్వాన్ని అందించే పాత్రను పోషిస్తుందనే ఆశాభావాన్ని జైశంకర్ వ్యక్తం చేశారు. ప్రపంచ, ప్రాంతీయ పరిణామాలపై సమీక్షించుకోవడానికి, ఈ సంక్లిష్ట పరిస్థితుల్లోనూ పరస్పర సహకారాన్ని బలోపేతం చేసుకునే ఆచరణాత్మక మార్గాలను వెతుక్కోవడానికి ఈ సదస్సులో జరిగే చర్చలు అవకాశాన్ని కల్పిస్తాయన్నారు.

### కొత్త సవాళ్లతో అనేక దేశాల ఆందోళన

ప్రస్తుత అంతర్జాతీయ సంక్షోభాలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలకు సవాళ్లతో పాటు అంచనాలనూ సృష్టిస్తున్నాయని జైశంకర్ పేర్కొన్నారు. ముఖ్యంగా ఇంధన భద్రత, ఆహార భద్రత, ఎరువుల లభ్యత, ఆరోగ్య వ్యవస్థలు, ఆర్థిక సహాయం పొందడం వంటి విభాగాల్లో ఏర్పడిన కొత్త సవాళ్లతో అనేక దేశాలు ఆందోళనకు గురవుతున్నాయని ఆయన చెప్పారు. బ్రిక్స్ కూటమి దేశాల ఆర్థిక వృద్ధి కొనసాగాలంటే సప్లై చైన్లలో స్థిరత్వం, మార్కెట్ల వైవిధ్యీకరణ అనే అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ప్రపంచ రాజకీయ అస్థిరతలు, వాణిజ్య అంతరాయాలతో ఏర్పడుతున్న పర్యవసానాలను మరింత మెరుగ్గా ఎదుర్కొనేందుకు ఆచరణాత్మక మార్గాలను బ్రిక్స్ దేశాలు కనుగొనాలని భారత విదేశాంగ మంత్రి కోరారు.

### 'శాంతి చర్చలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి'

"ఇప్పుడు సైనిక సంఘర్షణలకు పాల్పడుతున్న దేశాలు, శాంతి చర్చలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉంది. ప్రపంచంలో శాంతి, భద్రతల పరిరక్షణ జరగాలి. ఇక ఇదే సమయంలో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా సహకారాన్ని బలోపేతం చేసుకోవడంపై బ్రిక్స్ దేశాలు అన్నింటికీ అమితమైన ఆసక్తి ఉంది. ఉగ్రవాదంపై బ్రిక్స్ కూటమి ఉమ్మడి పోరు జరపాలి. వాతావరణ మార్పులు యావత్ ప్రపంచ దేశాలను ఆందోళనకు గురి చేస్తున్నాయి. వాతావరణ మార్పులపై బ్రిక్స్ దేశాల చర్చలు సమానత్వం, విభిన్నమైన బాధ్యతలను కలిగిన ఉమ్మడి సూత్రాలను సమర్థించే దిశగా జరగాలి. ఈ విభాగంలో సుస్థిర అభివృద్ధి భావనను మనమంతా ముందుకు తీసుకెళ్లాలి" అని విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ పేర్కొన్నారు.

### బ్రిక్స్ పురోగతికి సంస్థాగత సంస్కరణలు అత్యవసరం

"బ్రిక్స్ కూటమిని సంస్థాగతంగా అభివృద్ధి చేసే అంశంపై ఇప్పుడు చర్చలు ముందుకు సాగాల్సిన అవసరం ఉంది. ఈ కూటమి పురోగతికి సంస్థాగతమైన సంస్కరణలు అత్యవసరం. అధ్యక్ష హోదాలో దీనిపై భాగస్వామ్య దేశాలతో భారత్ నిరంతరం సంప్రదింపులు జరుపుతోంది. కొత్త సభ్య దేశాల అభిప్రాయాలనూ సేకరిస్తోంది. ఈ కూటమిని మరింత సమ్మిళితంగా, సహకార భావనతో కూడినదిగా మార్చడానికి భారత్ ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగా ప్రస్తుత బ్రిక్స్ యంత్రాంగాలను సమీక్షించి, అప్‌డేట్ చేస్తోంది. బ్రిక్స్ కూటమి సాఫీగా ముందుకు సాగాలంటే సభ్యదేశాలు వివిధ ముఖ్యమైన అంశాలపై ఏకాభిప్రాయాన్ని వచ్చి, వాటికి కట్టుబడి ఉండటం అత్యవసరం" అని భారత విదేశాంగ మంత్రి జైశంకర్ పేర్కొన్నారు.

## శబరిమల కేసులో తీర్పు రిజర్వ్ చేసిన సుప్రీంకోర్టు

శబరిమల ఆలయంతో సహా వివిధ మతపరమైన ప్రదేశాల్లో మహిళల పట్ల వివక్ష, మతస్వేచ్ఛపై దాఖలైన పిటిషన్లపై తీర్పును సుప్రీంకోర్టు వాయిదావేసింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలో 9 మంది సభ్యులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం ఈ కేసును 16రోజులపాటు విచారణ జరిపింది. సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, సీనియర్ న్యాయవాదులు సి.ఎస్. వైద్యనాథన్, అభిషేక్ సింఘ్వి, ముకుల్ రోహత్గీ, ఇందిరా జైసింగ్‌ల వాదనలను ధర్మాసనం పరిగణనలోకి తీసుకుంది. విచారణకు ముందు శబరిమల ఆలయంలోకి రుతుక్రమం వయస్సున్న మహిళల ప్రవేశంపై ఉన్న నిషేధాన్ని సమర్థించాలని కేంద్రం లిఖితపూర్వకంగా విజ్ఞప్తి చేసింది. ఈ అంశం పూర్తిగా మత విశ్వాసాలకు సంబంధించినది అయినందున న్యాయసమీక్ష పరిధిలోకి రాదని పేర్కొంది. 2018 సెప్టెంబర్‌లో ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం 4:1 మెజారిటీతో శబరిమల ఆలయంలోకి మహిళల ప్రవేశంపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేసింది. 2019 నవంబర్‌లో అప్పటి సీజేఐ రంజన్ గొగోయ్ నేతృత్వంలోని బెంచ్ ఈ వివాదంతోపాటు ఇతర మతాల్లోని మహిళలపై వివక్ష అంశాలను 9మంది సభ్యులతో కూడిన ధర్మాసనానికి బదిలీ చేసింది.

## నీట్ క్వశ్చన్ పేపర్‌కు రూ.5 లక్షలు విద్యార్థులతో నిందితుల డీల్!?

నీట్-యూజీ 2026 పేపర్ లీక్ కేసును విచారిస్తున్న కొద్దీ సంచలన విషయాలు బయటకు వస్తున్నాయి. నీట్ పేపర్‌ను పొందేందుకు విద్యార్థుల నుంచి రెండు లక్షల నుంచి ఐదు లక్షల రూపాయల వరకు వసూలు చేశారని సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) గుర్తించింది. అటు కీలక నిందితుడైన మహారాష్ట్రలోని నాసిక్ 'డాక్టర్' శుభం ఖైర్నార్‌ను సీబీఐ అరెస్ట్ చేయగా, అతడి గురించి కీలక విషయం బయటికొచ్చింది. స్థానికంగా డాక్టర్‌గా చలామణి అవుతోన్న శుభం, ఒక్క రోజు కూడా వైద్యకళాశాలకు వెళ్లకపోవడం గమనార్హం. ఈ దర్యాప్తులో భాగంగా కోచింగ్ ఇన్‌స్టిట్యూట్‌ల యజమానులు, సిబ్బందిని కూడా సీబీఐ ప్రశ్నించింది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, లీకైన పేపర్‌ను చూసేందుకు తాము రూ. 2 లక్షల నుంచి రూ. 5 లక్షల వరకు చెల్లించినట్లు పలువురు విద్యార్థులు దర్యాప్తు అధికారులకు తెలిపారు. అలాగే యశ్ యాదవ్ అనే నిందితుడి ద్వారా లీకైన ప్రశ్నపత్రం రాజస్థాన్‌కు చేరిందని తేల్చింది. యశ్ యాదవ్‌కు మరో నిందితుడైన వికాస్ బీవాల్‌తో పరిచయం ఉందని, వికాస్ తండ్రి దినేష్ బీవాల్ నీట్-యూజీ ప్రశ్నపత్రం హార్డ్ కాపీని స్కాన్ చేసి, దానిని పీడీఎఫ్ ఫైల్స్‌గా మార్చారని విచారణలో వెల్లడైంది. రాజస్థాన్‌లోని సికార్ జిల్లాలోని కోచింగ్ సెంటర్లలో చదువుతున్న విద్యార్థులకు స్కాన్ చేసి, పంపిణీ చేయడానికి ముందు నిందితుడు ప్రశ్నపత్రంపై చేతితో రాశాడని వర్గాలు తెలిపాయి. యశ్ యాదవ్ స్వయంగా పరీక్షలో ఉత్తీర్ణత సాధించలేదని, అతడు బ్యాచిలర్ ఆఫ్ ఆయుర్వేదిక్ మెడికల్ సైన్సెస్ పట్టభద్రుడని వివరించాయి. ఈ పేపర్? లీక్ మొదటగా ఎక్కడ జరిగింది? ప్రశ్నపత్రం నిందితుడికి ఎలా చేరింది? ఆ తర్వాత పరీక్షకు సిద్ధమవుతున్న విద్యార్థులకు అది ఎలా లభించింది? అనే విషయాలపై ప్రస్తుతం సీబీఐ దర్యాప్తు చేస్తోంది. ఇందుకు సంబంధించిన విద్యార్థులు, నిందితుల వాంగ్మూలాలను నమోదు చేస్తుండగా, లీక్ నెట్‌వర్క్‌కు సంబంధించిన ఆర్థిక లావాదేవీల మార్గాలపై కూడా దర్యాప్తు అధికారులు దృష్టి సారించారు.

### డాక్టర్ అంటూ కన్సల్టెన్సీ

శుభం స్వస్థలం నందగావ్. నాసిక్‌లోని అత్యంత రద్దీగా ఉండే కోచింగ్ కారిడార్‌లో 'ఎస్ఆర్ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ'ని నిర్వహిస్తున్నాడు. ఈ కన్సల్టెన్సీ నేమ్ బోర్డుపై శుభం పేరు ముందు కూడా డాక్టర్ అని రాసి ఉంది. స్థానికంగానూ అతడు డాక్టర్‌గానే అందరికీ పరిచయం చేసుకున్నాడు. ఎంబీబీఎస్, బీహెచ్ఎంఎస్, బీడీఎస్ సహా ఇతర మెడికల్ కోర్సుల్లో అడ్మిషన్ల కోసం ప్రయత్నించే విద్యార్థులకు గైడెన్స్ ఇస్తుంటాడు. అయితే, 2021లో మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్ సమీపంలోని శ్రీ సత్యసాయి యూనివర్సిటీలో బ్యాచిలర్ ఆఫ్ ఆయుర్వేదిక్ మెడిసిన్ అండ్ సర్జరీ కోర్సుకు శుభం రిజిస్టర్ చేసుకున్నట్లు పోలీసుల విచారణలో గుర్తించారు. దీని గురించి ఆ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌ను సంప్రదించగా, కీలక విషయాలు బయటికి వచ్చాయి. కేవలం అడ్మిషన్ సమయంలోనే శుభం యూనివర్సిటీకి వచ్చాడని, ఆ తర్వాత ఏరోజు క్లాసులకు హాజరుకాలేదని వీసీ చెప్పారు. కనీసం పరీక్షలు కూడా రాయలేదని వివరించారు.

### రూ.10లక్షలకు కొని

ఈ నీట్ లీకేజీ వ్యవహారం ముందుగా రాజస్థాన్‌లో బయటపడింది. అయితే, మరింత దర్యాప్తు చేయగా నాసిక్ నుంచే ఈ ప్రశ్నపత్నం లీకైనట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. నీట్ పేపర్‌ను శుభం తనకు తెలిసిన ఓ వ్యక్తి నుంచి రూ.10 లక్షలకు కొనుగోలు చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. కొరియర్‌లో వచ్చిన ఆ ప్రశ్నపత్రాన్ని శుభం పీడీఎఫ్ రూపంలోకి మార్చి వాట్సప్‌లో గురుగ్రామ్‌లోని ఓ వ్యక్తికి రూ.15లక్షలకు విక్రయించినట్లు అధికారులు తేల్చారు. అక్కడి నుంచి ఈ పేపర్ రాజస్థాన్, బిహార్, జమ్మూకశ్మీర్, కేరళ తదితర రాష్ట్రాలకు చేరినట్లు వివరించారు.

### గుర్తుపట్టొద్దని గుండు చేయించుకుని

మరోవైపు నీట్ పేపర్ లీకేజీ దర్యాప్తులో శుభం గురించి తెలుసుకున్న రాజస్థాన్ పోలీసులు మహారాష్ట్ర అధికారులకు సమాచారం అందించారు. దీంతో అతడిని అరెస్ట్ చేసేందుకు నాసిక్ పోలీసులు రెడీ అయ్యారు. అయితే పేపర్ లీక్ బయటపడగానే శుభం తప్పించుకునేందుకు ప్రయత్నించాడు. తనను ఎవరూ గుర్తుపట్టకుండా ఉండేందుకు శుభం గుండు చేయించుకుని తిరిగాడు. ఈ క్రమంలో పక్కాగా డిజిటల్ ఆధారాలను సేకరించిన పోలీసులు మంగళవారం శుభంను అరెస్ట్ చేశారు. అనంతరం సీబీఐ స్పెషల్ టాస్క్‌ఫోర్స్‌కు శుభంను అప్పగించారు. నిందితుడితో పాటు సోదరుడిని కూడా అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

## కేరళ ముఖ్యమంత్రిగా సతీశన్

కేరళ ముఖ్యమంత్రి ఎవరనే ఉత్కంఠకు ఎట్టకేలకు తెరపడింది. 10 రోజులుగా సాగుతున్న మల్లగుల్లాలు, చర్చల అనంతరం కాంగ్రెస్ అధిష్ఠానం కేరళ ముఖ్యమంత్రిగా వీడీ సతీశన్ పేరును అధికారికంగా ప్రకటించింది. కేసీ వేణుగోపాల్, సతీశన్ మధ్య జరిగిన హోరాహోరీ పోటీలో చివరకు సతీశన్ వైపే అధిష్టానం మొగ్గుచూపింది. ఉద్ధండుల మధ్య జరిగిన పోటీలో, పినరయి విజయన్ సర్కార్‌పై పోరాడిన అనుభవం సతీశన్‌కు కలిసి వచ్చింది. దిల్లీలో ఖర్గే, రాహుల్ గాంధీ కసరత్తు, తిరువనంతపురంలో జరిగిన శాసనసభాపక్ష సమావేశం వెరసి కేరళ సీఎంగా సతీశన్ ఎంపిక జరిగింది. బుధవారం కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ భేటీ అయి తుది నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు కాంగ్రెస్ నిర్ణయాన్ని కేరళ ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ దీపా దాస్‌మున్షీ, పార్టీ కేంద్ర పరిశీలకులు అజయ్ మాకెన్, ముకుల్ వాస్నిక్, కాంగ్రెస్ కమ్యూనికేషన్స్ ఇన్‌చార్జ్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ ప్రకటించారు. "2026 మే 7న తిరువనంతపురంలో జరిగిన కాంగ్రెస్ శాసనసభ పక్ష సమావేశంలో రాష్ట్రంలో సీఎల్పీకి కొత్త నాయకుడిని నియమించేందుకు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేకు పూర్తి అధికారం ఇవ్వాలని ఏకగ్రీవంగా తీర్మానించింది. దీనికి అనుగుణంగా కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు, ఎంపీలతో సహా అనేక ఇతర నాయకులతో సమావేశమైన ఏఐసీసీ పరిశీలకులతో కాంగ్రెస్ అధ్యక్షుడు, సోనియా గాంధీ, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ విస్తృత చర్చలు జరిపారు. ఈ చర్చలన్నింటి ఆధారంగా వీడీ సతీశన్‌ను సీఎల్పీ నాయకుడిగా నియమించాలని నిర్ణయించారు." అని కేరళ ఇంఛార్జ్? దాస్‌మున్షీ అన్నారు. అయితే, ప్రమాణ స్వీకారం ఎప్పుడు జరుగుతుందని ప్రశ్నించగా, తాను కేరళ వెళ్లిన తర్వాత నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

### సతీశన్ ఎంపికపై ఎలాంటి అసంతృప్తి లేదు: కేసీ వేణుగోపాల్

కేరళ సీఎంగా వీడీ సతీశన్ ఎంపికను స్వాగతిస్తున్నట్లు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ తెలిపారు. సతీశన్ ఎంపికపై ఎలాంటి అసంతృప్తి లేదని వెల్లడించారు. కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయాన్ని తాను గౌరవిస్తానని స్పష్టం చేశారు. సతీశన్ నాయకత్వంలో కేరళ ప్రజల ఆకాంక్షను నెరవేరుస్తామని కేసీ వేణుగోపాల్ వెల్లడించారు. "సతీశన్ ఎంపికపై ఎలాంటి అసంతృప్తి లేదు. నేను పూర్తిగా సంతృప్తిగా ఉన్నాను. అధిష్ఠానం నిర్ణయాన్ని శిరసావహిస్తాను. కాంగ్రెస్‌లో హైకమాండ్ నిర్ణయమే శిరోధార్యం. అన్నిరకాలుగా ఆలోచించే అధిష్ఠానం నిర్ణయం తీసుకుంది" అని కేసీ వేణుగోపాల్ అన్నారు. మరోవైపు రాష్ట్ర ముఖ్యమంత్రిగా వీడీ సతీశన్‌ను ఎంపిక చేస్తూ అధిష్టానం తీసుకున్న నిర్ణయాన్ని కాంగ్రెస్ కార్యకర్తలు స్వాగతిస్తున్నారని కేరళ ౹ాజజ అధ్యక్షుడు సన్నీ జోసెఫ్ అన్నారు.

# మరింత పెరగనున్న ఎండల తీవ్రత

రాష్ట్రంలో రేపటి నుంచి ఎండల తీవ్రత మరింత పెరుగుతుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఉష్ణతీవ్రత అధికంగా ఉన్నట్లు తెలిపింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు రేపటి నుంచి రెడ్ అలర్ట్, మిగతా అన్ని జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలను జారీ చేసింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో వడగాల్పుల ప్రభావం అధికంగా ఉంటుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. గాలిలో తేమ శాతం తగ్గడం వల్లే తీవ్రమైన ఉక్కపోత ఉంటుందంటున్న వాతావరణశాఖ అధికారి ధర్మరాజుతో మా ప్రతినిధి జ్యోతికిరణ్ ముఖాముఖి. గత రెండు రోజులుగా ఎండ తీవ్రతలో స్వల్పంగా పెరుగుదల కనిపిస్తోంది. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఉష్ణ తీవ్రత అధికంగా ఉంది. ఆదిలాబాద్ జిల్లాలో సుమారు 43.5 డిగ్రీల వరకు గరిష్ఠ ఉష్ణోగ్రతలు కొనసాగుతున్నాయి. మెదక్‌లో సుమారు 42 డిగ్రీల వరకు నమోదవుతున్నాయి. హైదరాబాద్ నగరం, మిగిలిన జిల్లాల్లో ఎండ తీవ్రత సగటుకు దగ్గరగా సుమారు 40 డిగ్రీల వరకు కొనసాగుతుంది. గత రెండు మూడు రోజులుగా బంగాళాఖాతంలో గుర్తించదగ్గ అల్పపీడనం కొనసాగుతోంది. దీనికి అనుసంధానంగా రాష్ట్ర సరిహద్దుల్లో ద్రోణి ప్రభావం ఉంటుంది. ద్రోణి, అల్పపీడనానికి దగ్గరగా కొనసాగుతూ నైరుతి దిశగా, పశ్చిమ మధ్యస్థ బంగాళాఖాతం వైపుగా తమిళనాడు, రాయలసీమవైపుగా కొనసాగుతోంది. ప్రస్తుతం ఇది సముద్ర మట్టానికి 900 మీటర్ల ఎత్తులో కొనసాగడం వల్ల పగటి పూట ఉష్ణతీవ్రత అధికంగాను, ఉక్కపోతతో కూడిన వాతావరణం కనిపిస్తుంది. సాయంత్రం సమయంలో అక్కడక్కడ మేఘావృత్తమైన వాతావరణ పరిస్థితులు గమనించవచ్చు. ఈనెల 16 నుంచి ఎండ తీవ్రత ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఆదిలాబాద్, కుమురం భీం, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్ జిల్లాల్లో 45 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు కొనసాగే అవకాశం ఉంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మినహాయించి మిగిలిన జిల్లాల్లో 41 డిగ్రీల నుంచి 44 డిగ్రీల



వరకు ఉష్ణోగ్రత కొనసాగి 17,18 తేదీల్లో ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఉష్ణ తీవ్రత అధికంగా ఉండే అవకాశం కనిపిస్తుంది. ప్రస్తుతం వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉండటం వల్ల మేఘావృతమైన వాతావరణం ఇప్పటికే అండమాన్ నికోబార్ దీవుల్లో కనిపిస్తుంది. అంచనా ప్రకారం ఈనెల 16 నాటికి నైరుతి రుతుపవనాలు అండమాన్ నికోబర్ దీవులను తాకే అవకాశం ఉంది. గాలిలో ఉన్నటువంటి తేమ, గాలి వీచే దిశ నైరుతి రుతుపవనాలు దక్షిణ భారత్?వైపు కొనసాగే అవకాశం కనిపిస్తోంది. గత ఏడాది ముందస్తు గానే నైరుతి రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకినట్లుగానే ఈసారి కూడా అలాంటి వాతావరణ పరిస్థితులున్నాయి. ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలకు వర్షం ప్రభావం ఉండే అవకాశం ఉంది. సంగారెడ్డి, వికారాబాద్? జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి జల్లులు కురిసే అవకాశం కనిపిస్తోంది. ఇట్లాంటి వాతావరణ పరిస్థితులు ఈరోజు, రేపు కొనసాగి అనంతరం 17 నుంచి రాష్ట్రమంతటా పొడి బారిన వాతావరణం ఉంటుంది. ఎండతీవ్రత, ఉక్కపోత ఉంటుంది. భూ వాతావరణంలో వేడి వల్ల క్యుములోనింబస్ మేఘాల తీవ్రత అధికంగా ఉంటుంది. ఫలితంగా వడగండ్లు పడే అవకాశం ఉంది. ముఖ్యంగా ఆదిలాబాద్ జిల్లాలోనే 43 డిగ్రీల వరకు ఉష్ణోగ్రత కొనసాగుతోంది. రానున్న రెండు రోజుల తర్వాత ఉష్ణతీవ్రత అధికంగా ఉండే సమయంలో అక్కడక్కడా ఎక్కువగా ఉండే అవకాశం కనిపిస్తోంది. ఆదిలాబాద్ జిల్లాలో 16 నుంచి కొమురం భీం, ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల జిల్లాల్లో 17 తేదీల్లో ఉష్ణతీవ్రత కొనసాగుతుంది. ఇలాంటి వాతావరణం మే 16,17, 18 వరకు కొనసాగే అవకాశం కనిపిస్తున్నాయి.

# హైకోర్టు నిర్మాణంలో అవినీతి మరకలు

**హైదరాబాద్ :** హైకోర్టు భవనాల నిర్మాణంలో అవినీతి చెద లు కనిపిస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తెలంగాణ రాష్ట్ర నూతన హైకోర్టు భవ న సముదాయం, న్యాయమూర్తుల నివాసాల సముదాయాల నిర్మాణాన్ని చేపట్టింది. అయి తే హైకోర్టు భవన నిర్మాణం పనుల్లో నాణ్యతాలోపం, అంచనాలను భారీగా పెంచేలా.. పలు సాంకేతిక అంశాలను తెరపైకి తీసుకొచ్చారు. ఇందులో భాగంగా హైకోర్టు నిర్మా ణం చేపడుతున్న ప్రాంతంలోని మట్టి భారా న్ని మోసే సామర్థ్యం తక్కువగా ఉందని (మెత్తగా ఉందని) రికార్డులను తారుమారు చేసి.. అదనంగా లోతుగా తవ్వాలని, అలాగే అదనంగా కాంక్రీట్ పనులు, పిల్లర్లను వేయాల్సి ఉంటుందనేలా కొత్త పథకాన్ని తెరపైకి తీసుకువచ్చారు. దీంతో సెల్లార్లకు సంబంధించిన వ్యయం సుమారు 280 శాతం పెరిగిందని, మొత్తం ప్రాజెక్టు అంచనా వ్యయంలో సుమా రు 200 కోట్ల వరకు పెరిగిందని తెలుస్తోంది. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లో నూతన హైకోర్టు భవనాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది. ఇందుకు రాజేంద్రనగర్‌లో ఉన్న వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని ఆనుకుని సుమారు 100 ఎకరాల స్థలాన్ని కేటాయించింది. నూతన హైకోర్టు నిర్మాణ భవన సముదాయాల నిర్మాణాన్ని చేపట్టేందుకు రూ. 2,583 కోట్ల వ్యయం అంచనాలతో పరిపాలనా అనుమతులను 2024 డిసెంబర్‌లో ఇచ్చారు. ఇందులో ప్రధానమైన కోర్టు భవనం, న్యాయమూర్తుల నివాస సముదాయం, న్యాయవాదులు, కక్షిదారుల కోసం.. ఇలా అన్ని రకాల వసతులతో నిర్మించే భవనానికి రూ. 1,443.73 కోట్లతో (ఈసీవీ-ఎస్టిమేటెడ్ కాంట్రాక్ట్ వాల్యూ) టెండర్లు పిలిచారు. అయితే సు మారు 4.95 శాతం ఎక్కువకు కోట్‌చేసిన డీఈసీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ ప్రాజెక్ట్స్ (ఇండియా) ప్రై.లి. అనే సంస్థ ఈ టెండర్‌ను రూ. 1,515 కోట్లకు దక్కించుకుందిమరో రూ. 603 కోట్లను హైకోర్టులో కావాల్సిన ఫర్నిచర్, ఇంటీరియర్, ఇతర వస్తుసామాగ్రిని ఏర్పాటు చేయడానికి కేటాయించారు. మొత్తం 36.52 లక్షల చదరపు అడుగుల మేర నిర్మాణ పనులను చేపట్టారు. జోన్-1లో అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్‌లు 3, అడ్వొ కేట్స్ బ్లాక్‌లు 3, పబ్లిక్ వసతులు, సౌకర్యాల బ్లాక్, పబ్లిక పార్కింగ్, అడ్వొకేట్ పార్కింగ్, బార్ కౌన్సిల్‌ను నిర్మించనున్నారు. అలాగే ప్రధాన కోర్టు భవనంలో మొత్తం 51 కోర్ట్ హాళ్లు ఉంటాయి. వీటి మొత్తం విస్తీర్ణం 6.52 లక్షల చదరపు అడుగులు. ఇక జోన్-2లో హైకోర్టు చీఫ్ జస్టిస్ నివాసం, సచివాలయం, అలాగే మరో 41 న్యాయమూర్తుల బంగాళాలు, క్లబ్‌హౌజ్, ఆడిటోరియం, సెంట్రల్ రికార్డ్ రూం తది తర నిర్మాణాలు ఉండనున్నాయి. వీటికి అదనంగా జడ్జీల పార్కింగ్‌లను కూడా ఏర్పాటుచేస్తారు. వాస్తవానికి మట్టి బరువుమోసే సామర్థ్యాన్ని తగ్గించి చూపడంతో.. అదనపు పనులు చేపట్టే అవకాశం చిక్కింది. దీనివల్ల అదనంగా లాభం కలుగుతుంది. అలాగే.. చేసే పనుల్లోనూ నాణ్యత లేకుండా, సాంకేతిక అంశాలకు, డ్రాయింగ్ లకు విరుద్ధంగా పనులు చేస్తుండటంతో.. భవిష్యత్తులో ప్రమాదాలను ఎదుర్కోవాలి ఉంటుందనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కాంట్రాక్టరు కేవలం తమకు లాభం కలగాలనే ఉద్దేశంతో పునాది, బేస్ నిర్మాణంలో వాడాల్సినంత స్టీల్‌ను వాడటంలేదని తెలుస్తుంది. స్టీల్ సపోర్ట్ లేకుండానే.. రీఎన్‌ఫోర్స్‌డ్ సిమెంట్ కాంక్రీట్(ఆర్‌సీసీ) పనులు చేస్తున్నట్టుగా తెలుస్తుంది. అలాగే పద్ధతి లేకుండా బేస్ కాంక్రీట్ పనులు చేస్తున్నట్టుగా నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్న కన్సల్టెంట్ సంస్థకూడా గుర్తించింది. డ్రాయింగ్‌ల ప్రకారం కాకుండా.. ఇష్టారాజ్యంగా స్టీల్‌ను వాడుతున్నారు. షట్లర్ ప్లేట్లు సరైనవి వాడకపోవడం వల్ల కాంక్రీట్ వేసిన తరువాత ఉబ్బిపోయి పగుళ్లు ఏర్పడుతున్నాయి. ఇలా కాంట్రాక్టరు తన ఇష్టారాజ్యంగా నిర్మాణం పనులు చేపడుతున్నట్టుగా అధికారులు కూడా గుర్తించినట్టు సమాచారం. రాష్ట్ర హైకోర్టు నూతన భవన సముదాయం నిర్మాణానికి సంబంధించి టీం వన్ ఇండియా ప్రై.లి. అనే ఇంజనీరింగు సంస్థను కన్సల్టెంట్‌గా



నియమించుకున్నారు. ఈ కన్సల్టెంట్ సంస్థ.. హైకోర్టు నిర్మాణాలకు సంబంధించి సాంకేతిక అంశాలను పరిశీలిస్తుంది. అలాగే ?రడ్రాయింగ్‌లు, డిజైన్లను రూపొం దించి, వాటికి అనుమతి తీసుకుని వాటి ప్రకారం నిర్మాణ పనులను చేపట్టేలా చూస్తుంది. అయితే ప్రస్తుతం చేపడుతున్న నిర్మాణ పనులను పర్యవేక్షించడానికి సదరు టీం వన్ ఇండి యా ప్రై.లి. సంస్థ ప్రతినిధులతో.. కాంట్రాక్టు సంస్థ సరిగా వ్యవహరించడం లేదని, సహకరించడం లేదని పేర్కొంటూ.. దీనితోపాటు.. పలు సాంకేతిక అంశాలను పేర్కొంటూ.. 2025 డిసెంబర్ 17న సదరు కన్సల్టెంట్ సంస్థ హైకోర్టు బిల్డింగ్ కమిటీకి ఏకంగా లేఖ రాసింది. ఇందులోనే.. మట్టి బరువుమోసే సామర్థ్యం (సాయిల్ బియరింగ్ కెపాసిటీ) విషయంలో.. చుట్టుపక్కల 115 టన్నులు/స్కేర్‌మీటర్ ఉండగా.. హైకోర్టు నిర్మాణ స్థంలో కేవలం 40 నుంచి 70 టన్నులు/స్కేర్ మీటర్‌గా పేర్కొనడాన్ని ఎత్తి చూపింది. దీనివల్ల అదనంగా రాష్ట్ర ప్రభుత్వంపై వ్యయ భారం పెరుగుతుందని, ఇది సరైందికాదంటూ తేల్చిచెప్పింది. సాయిల్ బియరింగ్ కెపాసిటీని సరిగ్గా నిర్ధారించడానికి ప్లేట్ లోడ్ టెస్ట్ నిర్వహించాలనికూడా కన్సల్టెంట్ సంస్థ రాసిన లేఖలో స్పష్టంగా సూచించింది. నిర్మాణ ప్రాంతంలో 160 మంది సాంకేతిక సిబ్బందిని వినియోగిస్తున్నామని కాంట్రాక్ట్ సంస్థ చెబుతున్నప్పటికీ.. కేవలం 20 నుంచి 30 మంది మాత్రమే ఉన్నారని, అలాగే నిర్మాణంలో 700 మంది కార్మికులు పనులు చేస్తున్నట్టుగా చెబుతున్నప్పటికీ.. కేవలం 150 నుంచి 200 మంది మాత్రమే పనులు చేస్తున్నారని.. దీని ప్రభావం పనుల నాణ్యతపై తప్పకుండా ఉంటుందని కన్సల్టెంట్ సంస్థ పేర్కొంది. హైకోర్టు నిర్మాణ పనులకు నియమించిన కన్సల్టెంట్ సంస్థ టీం వన్ ఇండియా ప్రై.లి. సంస్థ 2025 డిసెంబర్ 17న హైకోర్టు బిల్డింగ్ కమిటీకి రాసిన లేఖలో సుమారు 10 అంశాలను చర్చించారు. ఇందులో ప్రధాన మైనది మట్టి బరువు మోసే సామర్థ్యం (సాయిల్ బియరింగ్ కెపాసిటీ కాగా.. స్ట్రక్చరల్ డిజైన్‌లో తేడాలున్నాయని, అలాగే భవిష్యత్తులో హైకోర్టు భవనం ఎత్తు పెంచాల్సిన అవసరం లేదని స్పష్టంగా ఉన్నప్పటికీ.. ఈ నిబంధనను పక్కనపెట్టి.. భవిష్యత్తు అవసరాలమేరకు అంటూ అదనంగా మరోరెండు ఫ్లోర్ల నిర్మా ణం అనే అంశాన్ని పక్కనపెట్టినట్టుగా లేఖలో స్పష్టంగా పేర్కొన్నారు. అలాగే సరైన సమయంలోనే అన్ని రకాల డ్రాయింగ్‌లను సమర్పించినట్టు, ఇందు లో గరష్టంగా ఐఐటీ స్థాయిలో పరిశీలిం చి అంగీకరించారని తెలిపారు. హైకోర్టు భవన సముదా యం చుట్టూ సుమారు 3.4 కి.మీ పొడవునా.. చుట్టూ ప్రహారీగోడ ని ర్మించాల్సి ఉందని పేర్కొన్నా రు. అలాగే.. సుమారు 100 ఎకరాల స్థలాన్ని చదునుచేసే విష యంలో మినిమం కట్ అండ్ ఫిల్ అనే పద్ధతిలో చేస్తే ఎర్త్ వర్క్ శ్రమ తగ్గుతుందని, తద్వారా వ్యయాన్ని తగ్గించవచ్చని పేర్కొన్నారుదీనితోపాటు.. బిల్డింగ్ ఎంట్రన్స్‌లు, ఎగ్జిట్‌దారులు వర దనీరు, డ్రెయిన్ల నిర్వహణ, ఫైర్‌సేఫ్టీ, పార్కింగ్ స్థలాలు (2,800 వాహనాలు పార్కింగ్ చేసే అవకాశం), స్టాఫ్ క్వార్టర్ల నిర్మాణంపై వారి డ్రాయింగ్‌లను, డిజైన్లను స్పష్టంగా పేర్కొంటూ.. తమ డ్రాయింగ్‌లు, డిజైన్లు, చేసిన సవరణలకు సంబంధించినవాటిని పరిశీలించి బిల్డింగ్ కమిటీ అనుమతి ఇవ్వాలని కన్సల్టెంట్ రాసిన లేఖలో స్పష్టంగా పేర్కొన్నారు. అదనంగా వ్యయం కాకుండా చూడాలని కూడా అందులో తెలపడం గమనార్హం. హైకోర్టు నిర్మాణంలో మొదటిదైన.. పునాదిలోనే అవినీతికి రాయిపడిందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వాస్తవానికి రూ. 1,515 కోట్లకు కాంట్రాక్టు కుదిరినప్పటికీ.. దీనిని వివిధ సాంకేతిక కారణాలను చూపెట్టి.. అదనంగా సుమారు రూ. 200 కోట్ల వరకు అంచనాలను పెంచినట్టుగా వినపడుతోంది. ఇందుకు ప్రధాన కారణంగా.. బరువుమోసే మట్టి సామర్థ్యాన్ని తక్కువగా చూపించినట్టు తెలుస్తుంది. వాస్తవానికి హైకోర్టు నిర్మాణం జరుగుతున్న ప్రదేశాలకు చుట్టుపక్కల మట్టికి బరువుమోసే సామర్థ్యం (సాయిల్ బియరింగ్ కెపాసిటీ 115 టన్నులు/ స్కేర్ మీటర్ ఉండగా.. హైకోర్టు నిర్మాణ ప్రాంతంలోని మట్టి బరువు మోసే సామర్థ్యం 40 టన్నులు/స్కేర్ మీటర్ నుంచి 70 టన్నులు/స్కేర్‌మీటర్‌గా చూపించి.. అందుకు అనుగుణంగానే నిర్మాణ పనులు చేపట్టారు. ఇందుకోసం ప్రైవేటు ల్యాబ్ నుంచి వచ్చిన రిపోర్టును సైతం మార్చివేశారనే ఆరోపణలు బలంగా వినపడుతున్నాయి. మట్టి బరువుమోసే సామర్థ్యాన్ని తగ్గించి చూపడంతో.. అదనంగా కాంక్రీట్, పిల్లర్లు, బేస్ కాంక్రీట్ పనులు పునాదులను వెడల్పుగా చేపట్టాల్సి వచ్చింది. జి+6 అంతస్తులతోపాటు.. పార్కింగ్ కోసం సెల్లార్ల తవ్వకాలు చేయడంతో.. మరింత దృఢంగా తయారుచేయాల్సిన అవసరం ఉందనేలా సాంకేతిక అంశా లను చూపెట్టి.. అదనపు పనులను చేపట్టినట్టు అరోపణలు గుప్పుమన్నారు. ఫౌండేషన్ తవ్వకాలు, పు టింగ్ వెడల్పు, వాటర్‌ప్రూఫింగ్, స్టీల్ పైల్స్ లాంటివి భూమి లోపలే చేపట్టాల్సి ఉంటుంది. వీటిని తూతూ మంత్రంగా చేసి.. పూర్తిచేస్తే.. భూమిలోపల ఉంటాయి కనుక ఎవరూ కనుక్కోలేరన్నమాట. అదనంగా సెల్లార్‌ను నిర్మించాల్సి వచ్చింది. దీనితో సుమారు రూ. 200 కోట్ల వరకు అంచనాలు పెరిగినట్టుగా అధికారవర్గాల్లోనే చర్చ జరుగుతోంది. వాస్తవానికి కన్సల్టెంట్ గుర్తించిన తీవ్రమైన అంశాలపై రోడ్లు భవనాల శాఖ అధికారుల్లోనూ చర్చ జరిగినట్టుగా తెలుస్తుంది. అయితే తెరవెనుక రాష్ట్ర ప్రభుత్వంలోని కీలకమైన నేతల అజమాయిషీలో ఉండే ఉన్నతస్థాయి అధికారుల నుంచి వచ్చిన హుకూంతో.. ఆర్ అండ్ బీ అధికారులు మౌనం పాటించాల్సి వచ్చిందనే చర్చ జరుగుతోంది. వాస్తవానికి కన్సల్టెంట్ గుర్తించిన తీవ్రమైన అంశాలపై రోడ్లు భవనాల శాఖ అధికారుల్లోనూ చర్చ జరిగినట్టుగా తెలుస్తుంది. అయితే తెరవెనుక రాష్ట్ర ప్రభుత్వంలోని కీలకమైన నేతల అజమాయిషీలో ఉండే ఉన్నతస్థాయి అధికారుల నుంచి వచ్చిన హుకూంతో.. ఆర్ అండ్ బీ అధికారులు మౌనం పాటించాల్సి వచ్చిందనే చర్చ జరుగుతోంది. నాణ్యతలోపంగా, భారీగా వ్యయం పెంచేలా పనులు చేపట్టడాన్ని వ్యతిరేకించడంతో.. కన్సల్టెంట్‌ను తప్పించే ప్రయత్నంకూడా జరిగినట్టుగా తెలుస్తుంది. అధిక వ్యయం జరగనున్న అంశాలను ప్రస్తావించకుండా.. ఇతర సాంకేతిక అంశాలను సాకుగా చూపెట్టి.. అవసరమైతే.. కన్సల్టెంట్‌ను తప్పించి.. కొత్త కన్సల్టెంట్‌ను నియమించుకుంటామనేలా హెచ్చరించినట్టుగా చర్చించుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే.. బిల్డింగ్ కమిటీకి కన్సల్టెంట్ లేఖ రాస్తూ.. అందులో సుమారు 10 అంశాలను లోతుగా విశ్లేషించి. తెరవెనుక జరుగుతున్న అంశాలను బిల్డింగ్ కమిటీ దృష్టికి తీసుకొచ్చే ప్రయత్నం చేసినట్టుగా సమాచారం. అయితే దీనిపై ఎలాంటి చర్యలు ఇప్పటివరకు లేవు. ఇక ఏం జరుగుతుందోనని అందరూ ఎదురుచూస్తున్నారు. మొత్తానికి అందరికీ న్యాయం అందించే హైకోర్టు భవన సముదాయం నిర్మాణంలో అవినీతి పునాదులు ఉండటంపై సర్వత్రా చర్చనీయాంశమయ్యింది.

## ఇంటర్ విద్యలో సమూల మార్పులు

ఇంటర్మీడియట్ విద్యలో సమూల మార్పులకు ఇంటర్‌బోర్డు శ్రీకారం చుట్టింది. ఇకపై ఇంటర్ ప్రథమ సంవత్సరంలోనూ ప్రయోగ పరీక్షలు ఉండనున్నాయి. ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ సబ్జెక్టుల్లో ప్రయోగ పరీక్షలు నిర్వహించనున్నారు. ఫస్ట్ ఇయర్‌లో 15 మార్కులు, సెకండ్ ఇయర్‌లో 15 మార్కులకు ఈ ప్రాక్టికల్స్ నిర్వహిస్తారు. ఇంటర్ విద్యలో యాక్టివిటీ బేస్డ్ లెర్నింగ్‌ను ప్రవేశపెట్టింది. గణితంలో 75 మార్కులకు బదులు 60 మార్కులకు ఫైనల్ పరీక్షలు నిర్వహిస్తారు. ఇంటర్నల్ అసెస్‌మెంట్‌కు ఒక్కో ఏడాదికి 15 మార్కులు కేటాయించారు. హ్యుమానిటీస్‌లో యాక్టివిటీ బేస్డ్ లెర్నింగ్?కు సంబంధించి 20 మార్కులు కేటాయిస్తారు. ఫైనల్ పరీక్షలు 100 మార్కులకు బదులు 80 మార్కులకే ఉండనున్నాయి. భాషా విభాగాల్లోనూ 100 మార్కులకు బదులుగా 800 మార్కులకు పబ్లిక్ పరీక్షలు ఉంటాయి. లాంగ్వేజ్ సబ్జెక్టుల్లో 20 మార్కులకు ఇంటర్నల్ అసెస్?మెంట్ ఉంటుంది.

## ఫార్ములా ఈ రేసు కేసులో కేటీఆర్‌కు ఏసీబీ కోర్టు సమన్లు

-మొదటిపేజీ తరువాయి

ఛార్జిషీటులో చేర్చింది. 2023లో విదేశీ సంస్థకు నిబంధనలు ఉల్లంఘించి డబ్బులు చెల్లించారని కేసు నమోదైంది. హెచ్‌ఎండీఏ ఖాతా నుంచి రూ.55కోట్లు ఎఫ్‌ఈఓ సంస్థకు బదిలీ అయినట్లు అధికారులు గుర్తించారు. గతంలో కేటీఆర్, అర్వింద్‌కుమార్, బీఎల్‌ఎన్‌రెడ్డి, ఎఫ్‌ఈఓ ప్రతినిధులను ఏసీబీ అధికారులు ప్రశ్నించారు.

**అసలేంటీ ఈ-కార్ రేసు కేసు**

హైదరాబాద్ నగరంలో 2023లో నిర్వహించిన ఫార్ములా ఈ-రేస్ కోసం విదేశీ సంస్థకు నిబంధనలకు విరుద్ధంగా డబ్బు చెల్లించడం వల్ల తెలంగాణ ప్రభుత్వానికి రూ.కోట్లు నష్టం వాటిల్లిందని అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) ఇప్పటికే కేసు నమోదు చేసిన విషయం విదితమే. అయితే పురపాలక శాఖ మంత్రి హోదాలో కేటీఆర్ ఆదేశించడంతోనే తాను నిధులను విడుదల చేసినట్లుగా అప్పట్లో ఆశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కొనసాగిన అర్వింద్ కుమార్ ఇదివరకే ప్రభుత్వానికి లిఖితపూర్వక వాంగ్మూలాన్ని సమర్పించారు. ఈ కేసులో గతంలో ఏసీబీ మాజీ మంత్రి కేటీఆర్‌ను సైతం విచారణ చేసి వాంగ్మూలం నమోదు చేసింది. తాజాగా జులై 31న విచారణకు హాజరుకావాలని కేటీఆర్?ను ఏసీబీ న్యాయస్థానం ఆదేశించింది.

## లైఫ్ సైన్సెస్ రంగంలో తెలంగాణ

-మొదటిపేజీ తరువాయి

టెక్నాలజీ అండ్ హెల్త్ టెక్ ఆవిష్కరణలలో ప్రపంచంలోని అగ్రశ్రేణి లైఫ్ సైన్సెస్ క్లస్టర్‌లలో ఒకటిగా హైదరాబాద్ నిలిచింది. ఒక విశేషమైన ఘనత ఏమిటంటే, ప్రపంచంలోని అగ్రగామి పది లైఫ్ సైన్సెస్ కంపెనీలలో తొమ్మిదింటికి చెందిన సాంకేతిక, ఆవిష్కరణ కేంద్రాలకు ఇప్పుడు హైదరాబాద్ ఆతిథ్యం ఇస్తోంది. ఈ ఘనత సాధించిన, యునైటెడ్ స్టేట్స్ వెలుపల ఉన్న ఏకైక ప్రాంతం ఇదే. పటిష్టమైన విధాన కార్యాచరణ విధానాలు, వ్యూహాత్మక ప్రపంచ భాగస్వామ్యాలు మరియు లక్షిత సంస్థాగత నిర్మాణం వంటివి దీనికి కీలక చోదకాలుగా ఉన్నాయి. ఇవి తెలంగాణను సమగ్రమైన ప్రపంచ పర్యావరణ వ్యవస్థగా సుస్థిరం చేస్తున్నాయి. ఈ పరివర్తన దశలో అనుకూలమైన పర్యావరణ వ్యవస్థను తీర్చిదిద్ది, విస్తరించడంలో చూపిన నాయకత్వానికి బోర్డు ఏకగ్రీవంగా సీఈఓ శక్తి ఎం. నాగప్పన్‌ను ప్రశంసించింది. ఆయన భవిష్యత్ ప్రయత్నాలకు శుభాకాంక్షలు తెలుపుతూ తమ అభినందనలను నమోదు చేసింది. ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా ప్రభుత్వం ఆయనను 'సలహాదారు (లైఫ్‌సైన్సెస్)'గా నియమించిందని, అలాగే ఆయన తెలంగాణ లైఫ్‌సైన్సెస్ ఫౌండేషన్ బోర్డులో కొనసాగుతారని బోర్డు పేర్కొంది.

## మోదీ పొదుపు మంత్రం



-మొదటిపేజీ తరువాయి

ప్రస్తుతం 9 వాహనాలతో సీఎం రేవంత్ రెడ్డి కాన్వాయ్ కొనసాగుతుంది. చమురు పొదుపు వేళ అది 4 నుంచి 5 వాహనాల వరకు కుదిస్తారని అధికార వర్గాల నుంచి విశ్వసనీయ సమాచారం. మరిన్ని వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

**ఆదర్శంగా మోదీ ఆలోచన**

చమురు వినియోగం సాధ్యమైనంత తగ్గించాలని, వర్క్ ఫ్రం హోం బెటర్ ఆప్షన్ అని ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన బహిరంగ సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ క్రమంలో మోదీ ఒక కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇంధనాన్ని పొదుపు చేసే ప్రయత్నంలో భాగంగా స్వయంగా దేశ ప్రజలకు ఆదర్శంగా నిలిచారు. తన అధికారిక (ప్రధానమంత్రి) కాన్వాయ్?లోని వాహనాల సంఖ్యను దాదాపు సగానికి తగ్గించారు. అదే విధంగా బంగారం కొనుగోళ్లు, ప్రస్తుతం దేశం ఎదుర్కొంటున్న సమస్యలపై ఆసక్తికరంగా ప్రసంగించిన విషయం తెలిసిందే.

**గవర్నర్ కాన్వాయ్ కుదింపు**

ఇంధన వాడకాన్ని తగ్గించాలన్న ప్రధాని పిలుపు మేరకు తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శు క్లా తన కాన్వాయ్‌లోని వాహనాలను సగానికి పైగా తగ్గించాలని ఆదేశించారు. సీఎం, మంత్రులు కూడా కాన్వాయ్‌ను తగ్గించుకోవాలన్న ఆయన స్వదేశీ వస్తువుల వినియోగంపై దృష్టి సారించాలని అన్నారు.

**చర్యలు పాటిస్తున్న మంత్రులు**

దీంతో పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు వాహన కాన్వాయ్ తగ్గింపు చర్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలుస్తోంది. తమ కాన్వాయ్‌లలో ఉపయోగించే వాహనాల సంఖ్యను తగ్గించాలని ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నిర్ణయించారు. ఇకపై జిల్లాల్లో పర్యటించేటప్పుడూ కాన్వాయ్‌లలోని వాహనాలను సగం తగ్గించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మంత్రులు, ఇతర వీఐపీలూ సాధ్యమైనంత తక్కువ వాహనాలను వినియోగించి చమురు పొదుపు అంశాన్ని చూడాలని సూచించారు.

**మార్గదర్శకాలు జారీ చేసిన మహారాష్ట్ర**

ఇప్పటికే కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, ఏపీ మంత్రి నారా లోకేశ్ కాన్వాయ్?లోని వాహనాలను తగ్గించుకున్నారు. మరోవైపు మహారాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా కఠిన నిర్ణయాలు తీసుకుంటుంది. ఉన్నతాధికారులతో సహా ప్రజాప్రతినిధులు చమురు పొదుపు చర్యలు పాటించాలని మార్గదర్శకాలు జారీ చేసింది.

## కేంద్ర ప్రభుత్వం పారదర్శక దర్యాప్తు చేపట్టాలి

**హైదరాబాద్:** నీట్ పేపర్ లీక్, పరీక్ష రద్దుపై సీఎం రేవంత్‌రెడ్డి ఎక్స్‌లో స్పందించారు. నీట్ పేపర్ లీక్‌తో విద్యార్థుల భవిష్యత్ అంధకారంలోకి నెట్టారని.. దేశవ్యాప్తంగా 22.79 లక్షల మంది విద్యార్థులకు తీవ్ర ఆందోళనలో ఉన్నారని ఆయన ట్వీట్ చేశారు. మే 3న జరిగిన నీట్ పరీక్ష రద్దుతో విద్యార్థుల్లో టెన్షన్ నెలకొంది. పేపర్ లీక్, అక్రమాలపై కఠిన చర్యలు తీసుకోవాలి. నిందితులు ఎంత పెద్దవారైనా కఠినంగా శిక్షించాలి" అని రేవంత్ పేర్కొన్నారు. "కేంద్ర ప్రభుత్వం పారదర్శక దర్యాప్తు చేపట్టాలి. వ్యవస్థ వైఫల్యాలతో అమాయక విద్యార్థులు నష్టపోకూడదు. పోటీ పరీక్షలు అవకాశాలకు మార్గం కావాలి గానీ భయానికి కాదు. విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుంది" అని రేవంత్ ట్వీట్ చేశారు.

## సంపాదకీయం

# పొదుపు బాటలో 40 దేశాలు

ఒక ఏడాది పాటు ఖర్చులు తగ్గించుకోండి. బంగారం కొనుగోలు చేయకండి. విలాసవంతమైన వస్తువుల కోసం డబ్బులు వెచ్చించకండి.. ఇటీవల హైదరాబాద్ సభలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపు ఇది. సహజంగానే ప్రధానమంత్రి పిలుపునకు వక్రీకరణలు చేసేస్తుంది కాంగ్రెస్ పార్టీ. ఇప్పుడు కూడా అదే పని చేసింది.. వాస్తవానికి పొదుపు అనేది మన జీవితంలో ఒక భాగం అయితే అది చాలా బాగుంటుంది.. ఉదాహరణకు మనకు జ్వరం వస్తే డాక్టర్ మాంసాహారం తినవద్దని చెబుతుంటారు. దానివల్ల ఆరోగ్యానికి ఇబ్బంది కలుగుతుందని డాక్టర్ పరోక్షంగా హెచ్చరికలు జారీ చేస్తారు. దానిని మనం సానుకూలంగా తీసుకోవాలి. అంతేతప్ప వ్యతిరేకంగా తీసుకుంటే మన ఆరోగ్యమే పాడవుతుంది. ఇదే విషయాన్ని నరేంద్ర మోడీ పరోక్షంగా చెప్పారు. దేశ ప్రధాని సూచించిన పొదుపు మంత్రాన్ని మనలో చాలామంది వ్యతిరేకంగా చూస్తున్నారు గాని.. మన మాదిరిగానే ప్రపంచ వ్యాప్తంగా 40 దేశాలు పొదుపు మంత్రాన్ని పాటిస్తున్నాయి.పశ్చిమాసియా సంక్షోభం ఇప్పుడు ప్రపంచానికి కొత్త పాఠాలు నేర్పుతోంది. అయితే దీని నుంచి తేరుకోవడానికి ప్రపంచ వ్యాప్తంగా 40 దేశాలు పొదుపు చర్యలను పాటిస్తున్నాయి.. ఇంతకీ ఆ జాబితాలో ఎటువంటి దేశాలు ఉన్నాయంటేమన పక్కనే ఉన్న బంగ్లాదేశ్, శ్రీలంక, పెరూ వంటి దేశాలు పాఠశాలలకు సంబంధించిన పని దినాలను పూర్తిగా తగ్గించాయి. రిమోట్ లెర్నింగ్ విధానాన్ని పెంచేశాయి.. శ్రీలంకలో అయితే బుధవారాలలో కార్యాలయాలకు సెలవులు ప్రకటిస్తున్నారు. జోర్డాన్, పాకిస్తాన్ దేశాలలో ప్రభుత్వ అధికారులకు సంబంధించిన అంతర్జాతీయ ప్రయాణాలను పూర్తిగా నిషేధించాయి. విదేశాలకు సంబంధించిన ప్రతినిధులకు ఆతిథ్యం ఇవ్వడాన్ని జోర్డాన్ పూర్తిగా తగ్గించింది. ప్రభుత్వ భవనాలలో ఏసీల వినియోగాన్ని కూడా తగ్గించాలని ఆదేశాలు జారీ చేసింది. బంగ్లాదేశ్లో ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు, మసీద్ ప్రాంతాలలో ఏసీల వినియోగాన్ని కనీసం 25ళీ లేదా అంతకంటే ఎక్కువ ఉష్ణోగ్రతకు సెట్ చేయాలని బంగ్లాదేశ్ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. శ్రీలంక, మలేషియా, థాయిలాండ్ ప్రాంతాలలో కూడా ఇటువంటి ఆదేశాలు అమలులో ఉన్నాయి.ఆస్ట్రేలియాలో ఎవరీ లిటిల్ బీట్ హెల్ప్స్ ప్రచారం మొదలైంది. ఇది ఇంధన వీడియో గాని స్వచ్ఛందంగా ప్రోత్సహిస్తూ ఉంటుంది.బ్రిటన్ దేశంలో చిన్న చిన్న వ్యాపారులు ఎలక్ట్రిక్ హీటింగ్ విధానానికి మారిపోవడానికి సిద్ధంగా ఉన్నారు. దానికోసం ఆర్థిక సహాయం పొందడానికి బాయిలర్ ఆఫ్ గ్రేడ్ పథకాన్ని ఇటీవల మొదలుపెట్టారు.. విద్యుత్ వినియోగాన్ని తగ్గించడానికి శ్రీలంక ప్రభుత్వం బిల్ బోర్డులపై లైట్లు ఆపివేస్తోంది. ఫిలిప్పీన్స్, పాకిస్తాన్ దేశాలలో ప్రభుత్వ అధికారులకు నాలుగు రోజుల పని దినాలు అమలులో ఉన్నాయి. ఇందులో 50% రిమోట్ వర్క్ విధానాన్ని అక్కడి ప్రభుత్వాలు అందుబాటులో తీసుకొచ్చాయి. ఇండోనేషియాలో ప్రభుత్వ సంస్థలలో పనిచేసే ఉద్యోగులు శుక్రవారం ఇంటి వద్ద నుంచి పనిచేస్తున్నారు.. మయన్మార్ దేశంలో బుధవారం రిమోట్ వర్క్ విధానం అమలులో ఉంది. వియత్నాం కూడా ఇదే విధానాన్ని అమలు చేసే పనిలో ఉంది. మరో వైపు బంగారం ఎలా అయితే మెరుస్తుందో.. దీని ఆధారంగా సాగే రంగాలు అదే స్థాయిలో దూసుకుపోతుంటాయి. అయితే బంగారం వినియోగం స్థాయిలో ఉత్పత్తి లేకపోవడంతో భారత్ లాంటి దేశం దిగుమతుల మీద ఆధారపడుతూ ఉంటుంది. ఈ దిగుమతులే ఇప్పుడు భారత్ కు గుదిబండ లాగా మారిపోయాయి.. అందువల్లే భారత ఆర్థిక వ్యవస్థ బంగారం వల్ల తీవ్రమైన ఒత్తిడికి గురవుతోంది. అంతర్జాతీయంగా ఏర్పడిన పరిస్థితుల వల్ల బంగారం ధరలు స్థిరంగా ఉండటం లేదు. అయినప్పటికీ బంగారం దిగుమతులు మనదేశంలో తగ్గడం లేదు. బంగారం దిగుమతికి అధికంగా ఫారెక్స్ నిల్వలను ఖర్చు చేయడం వల్ల ఇబ్బంది ఏర్పడుతోంది. దీంతో భారత్ సుంకం పెంచుతూ నిర్ణయం తీసుకుంది.సుంకం పెంచడం వల్ల మనదేశంలో ఉన్న బంగారం, వెండి ధరలు పెరుగుతాయి. పాత బంగారం రీసైక్లింగ్ కు వచ్చేస్తూ ఉంటుంది. దీనివల్ల దిగుమతులు చాలా వరకు తగ్గుతాయి. అదే సమయంలో పన్నులు అధికంగా ఉన్నప్పుడు.. అక్రమ మార్గంలో బంగారం దేశానికి దిగుమత అయ్యే ప్రమాదం లేకపోలేదు.. దీనిని ఏ విధంగా అడ్డుకుంటారనేది తెలియాల్సి ఉంది. ఇప్పటికే మన దేశంలో ఉన్న ప్రధాన విమానాశ్రయాలలో ప్రతిరోజు కస్టమ్స్ అధికారులు విదేశాల నుంచి అక్రమంగా వస్తున్న బంగారాన్ని పట్టుకుంటున్నారు. అయితే ఇప్పుడు బంగారం మీద సుంకం పెంచిన నేపథ్యంలో.. అధికారులు దాడులను మరింత తీవ్రం చేసే అవకాశం ఉంది.ఇక మనదేశంలో బంగారం మీద సుంకం విధించడం ఇదే తొలిసారి కాదు. 2022లో బంగారం మీద సుంకం 10.75 శాతం ఉండేది. అప్పుడు దానిని 15% కి పెంచారు. 2024 లో మనదేశంలో ఆభరణాల పరిశ్రమలను ప్రోత్సహించేందుకు సుంకం మొత్తాన్ని ఆరు శాతానికి తగ్గించారు.. మధ్య ఆసియా ప్రాంతంలో యుద్ధం వల్ల సుంకం మొత్తాన్ని ఆరు శాతం నుంచి 15% పెంచారు. 2012 కంటే ముందు కూడా బంగారం పై దిగుమతి సుంకం ఉండేది. అయితే బంగారం విలువతో సంబంధం ఉండేది కాదు. 10 గ్రాములకు కేవలం 300 రూపాయలు చొప్పున సుంకం వసూలు చేసేవారు. అంతర్జాతీయంగా బంగారం ధరలు పెరుగుతున్న నేపథ్యంలో వ్యాట్ అనే విధానాన్ని కేంద్రం తీసుకొచ్చింది. అప్పుడు బంగారం విలువలో రెండు శాతం కస్టమ్స్ టాక్స్ విధించేవారు. దీంతో నాడు బంగారం మీద ఒక శాతంగా ఉన్న దిగుమతి సుంకం డబుల్ అయింది. బడ్జెట్లో అయితే దానిని నాలుగు శాతం పెంచేశారు.2013లో రూపాయి విలువ దారుణంగా పతనమైంది. విదేశీ మారక ద్రవ్య నిల్వలు దారుణంగా పడిపోయాయి. ఈ నేపథ్యంలో ఆ సంవత్సరం ప్రభుత్వం ఏకంగా మూడుసార్లు సుంకాన్ని పెంచేసింది. 2013లో జనవరిలో నాలుగు శాతం నుంచి ఆరు శాతానికి పెంచింది. జూన్ నెలలో ఏకంగా 6 నుంచి 8 శాతానికి పెంచింది. ఆగస్టులలో 8 నుంచి 10 శాతానికి పెంచింది. 2014 అంటే నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత 2018 వరకు దాదాపు 10 శాతం దిగుమతి సుంకం మాత్రమే వసూలు చేసేవారు. 2019లో 12.5% పెంచేశారు. 2021 కేంద్ర బడ్జెట్లో 12.5% నుంచి 10.75% తగ్గించారు. తాజాగా 15% సుంకం పెంచిన నేపథ్యంలో.. దాని విలువలను కేంద్రం బయటపెట్టింది. 10 శాతాన్ని ప్రాథమిక కస్టమ్స్ డ్యూటీగా.. ఐదు శాతం అగ్రికల్చర్ఇన్ఫ్రాస్ట్రక్చర్ అండ్ డెవలప్మెంట్ సెస్ గా ప్రకటించింది.


# మోదీ ప్రయోగాలతోనే రూపాయి పతనం



ఒకప్పుడు గంభీరంగా సాగిన మన కరెన్సీ ప్రయాణం నేడు డాలర్ ముందు మోకాళ్లపై నిలబడే పరిస్థితికి చేరింది. రూపాయి విలువ మరో 20 పైసలు క్షీణించిందని తెలుసుకున్నప్పుడు అది కేవలం ఒక అంకె అని అనుకుంటాం. కానీ, ఆ అంకె వెనుక ఉన్నది కోట్లాది మంది భారతీయుల కన్నీళ్లు, పెరిగిన కిరాణా బిల్లులు, భారమైన చమురు ధరలు. ఒకప్పుడు ఒక డాలర్‌కు రూ.45 నుంచి 50 ఉండేది. కానీ నేడు అది 90 దాటి 95 మధ్య ఊగిసలాడుతున్నది. కేంద్రంలోని బీజేపీ సర్కార్ మాత్రం అబ్బే..అంతర్జాతీయంగా డాలర్ బలపడుతున్నదని, అందుకే రూపాయి తగ్గుతున్నదని చాలా క్యాజువల్‌గా సమాధానం చెప్తున్నది. కానీ ఇది సగం నిజం మాత్రమే. మిగిలిన సగం లోపభూయిష్టమైన కేంద్ర ఆర్థిక విధానాలు, అనాలోచిత నిర్ణయాలు. ఈ అగాధం వెనుక ఉన్న అసలు కారణాలు, మోదీ సర్కార్ ఆర్థిక ప్రయోగాలను విశ్లేషించుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. 2016 నవంబర్ 8..దేశ ఆర్థిక చరిత్రలో ఒక చీకటి రోజు. ప్రధాని మోదీ ఒక్క ప్రకటనతో దేశంలోని 86 శాతం నగదును రద్దు చేశారు. నల్లధనం పోతుందని, తీవ్రవాదం అంతమవుతుందని పెద్ద పెద్ద మాటలు చెప్పారు. కానీ రిజర్వ్ బ్యాంక్ గణాంకాలే ఆ హామీల బుగ్గను పేల్చేశాయి. రద్దయిన నోట్లలో 99.3 శాతం మళ్లీ బ్యాంకులకు చేరిపోయాయి. అంటే నల్లధనం ఎక్కడికి పోయింది? అదంతా తెల్లగా మారిపోయిందా? ఈ ప్రయోగం వల్ల సామాన్యుడికి ఒరిగిందేమీ లేదు. కానీ, చిన్న వ్యాపారాలు, అసంఘటిత రంగం కోలుకోలేని విధంగా దెబ్బతిన్నాయి. సుమారు 1.5 మిలియన్ ఉద్యోగాలు గాలిలో కలిసిపోయాయని సీఎంఐఈ నివేదికలు ఘోషిస్తున్నాయి. ఒక దేశం కరెన్సీపై నమ్మకం ఆ దేశ ఆర్థిక స్థిరత్వంపై ఆధారపడి ఉంటుంది. నోట్ల రద్దుతో ఆ నమ్మకం మొదటిసారిగా బీటలు వారింది. అది రూపాయి పతనానికి పునాది వేసింది. వస్తు సేవల పన్ను (జీఎస్టీ) ఒక విప్లవాత్మకమైన అడుగు కావాల్సి ఉన్నది. కానీ సరైన సన్నద్ధత లేకుండా, సంక్లిష్టమైన పన్ను విధానాలతో చిన్న, మధ్యతరహా పరిశ్రమల (ఎంఎస్ఈఎంఈ) రంగాన్ని మోదీ సర్కార్ ఊపిరాడకుండా చేసింది. 28 శాతం గరిష్ట పన్ను స్లాబులు, పదే పదే మారే నిబంధనలు, సాంకేతిక లోపాలతో కూడిన జీఎస్టీఎన్ పోర్టల్..ఇవన్నీ వ్యాపారులకు నరకాన్ని చూపించాయి. లక్షల సంఖ్యలో చిన్న చిన్న పరిశ్రమలు మూతపడటంతో ఉత్పత్తి తగ్గింది. రూపాయి బలహీనతకు ప్రధాన శత్రువు వాణిజ్య లోటు. అమ్మేదాని కంటే కొనేది ఎక్కువగా ఉన్నప్పుడు డాలర్లు ఖర్చయిపోతుంటాయి. చమురు, బంగారం, ఎలక్ట్రానిక్స్ కోసం మనం భారీగా విదేశీ మారకద్రవ్యాన్ని చెల్లిస్తున్నాం. మేక్ ఇన్ ఇండియా నినాదాలు బాగా నే ఉన్నాయి. కానీ, క్షేత్రస్థాయిలో తయారీ రంగం వాటా 2014 కంటే మెరుగుపడలేదు సరికదా..ఇంకా కుంచించుకుపోయింది. చైనా వంటి దేశాలతో పోలిస్తే ఎగుమతుల్లో మనం వెనుకబడిపోవడం వల్ల రూపాయికి డిమాండ్ తగ్గి, డాలర్‌కు డిమాండ్ పెరుగుతున్నది. ఫలితంగా రూపాయి పాతాళానికి చేరుతున్నది. ప్రభుత్వం తమ వద్ద ఉన్న విదేశీ మారక నిల్వల గురించి గొప్పగా చెప్పుకుంటుంది. కానీ అందులో అధిక భాగం ప్రత్యక్ష విదేశీ పెట్టుబడులు కాదు, విదేశీ సంస్థాగత పెట్టుబడులు. దీనిని 'హాట్ మనీ' అంటారు. అంటే మార్కెట్‌లో ఏ చిన్న కుదుపు వచ్చినా ఈ పెట్టుబడిదారులు తమ డబ్బు తీసుకుని విదేశాలకు చెక్కేస్తారు. 2022-23 మధ్యకాలంలోనే దాదాపు 116 బిలియన్ డాలర్ల నిల్వలు హరించుకుపోయాయి. రూపాయి పడిపోకుండా కాపాడటానికి ఆర్‌బీఐ డాలర్లను మార్కెట్‌లో అమ్ముకుంటూ వస్తున్నది. 2014లో బీజేపీ పగ్గాలు చేపట్టినప్పుడు కేంద్ర ప్రభుత్వ అప్పు సుమారు రూ.56 లక్షల కోట్లు. నేడు అది ఏకంగా రూ.170 లక్షల కోట్లు దాటిపోయింది. అంటే ప్రతి భారతీయుడి తల మీద సగటున రూ.1.2 లక్షల అప్పు వేలాడుతున్నది. ఈ అప్పులకు వడ్డీలు కట్టడానికే బడ్జెట్‌లో సింహభాగం పోతున్నది. విదేశీ పెట్టుబడిదారుల దృష్టిలో ఒక దేశం అప్పుల్లో కూరుకుపోయి ఉందంటే, ఆ దేశ కరెన్సీకి విలువ తగ్గుతుంది. దేశంలో ఏటా కోటి మందికి పైగా యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తుంటే, కేంద్రం మాత్రం వారి ఆకలికేకలను పట్టించుకోవడం లేదు. నిరుద్యోగం వల్ల ప్రజల కొనుగోలు శక్తి తగ్గుతుంది, ఇది ఆర్థిక వ్యవస్థలో డిమాండ్‌ను తగ్గిస్తుంది. ఆర్థిక వ్యవస్థ మందగించినప్పుడు కరెన్సీ విలువ పెరగడం అసాధ్యం. రిజర్వ్ బ్యాంక్ దేశ ఆర్థిక వ్యవస్థకు వాచ్‌డాగ్ వంటిది. కానీ బీజేపీ హయాంలో దీని స్వాతంత్ర్యం ప్రమాదంలో పడింది. ఉర్జిత్ పటేల్ వంటి మేధావులు మధ్యలోనే రాజీనామా చేయడం దీనికి నిదర్శనం. ఆర్బీఐ వద్ద ఉన్న మిగులు నిధులను ప్రభుత్వం బలవంతంగా తీసుకోవడం, వడ్డీ రేట్ల విషయంలో రాజకీయ జోక్యం చేసుకోవడం వల్ల అంతర్జాతీయ స్థాయిలో మన బ్యాంకింగ్ వ్యవస్థ విశ్వసనీయత దెబ్బతిన్నది. భారతదేశం ఆత్మ గ్రామాల్లో ఉన్నది. కానీ ఆ గ్రామాల్లోని రైతులు నేడు అప్పుల ఊబిలో చిక్కుకున్నారు. రైతు ఆదాయం రెట్టింపు చేస్తామని చెప్పిన మోదీ సర్కార్, వ్యవసాయ చట్టాల పేరుతో వారిని రోడ్డు మీదకు తెచ్చింది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలితే, దేశం అంతర్గత బలం పోతుంది. ఆహార ద్రవ్యోల్బణం పెరగడం వల్ల సామాన్యుడు విలవిల్లాడుతుంటే, రూపాయి బలంగా ఉంటుందని ఆశించడం అత్యాశే అవుతుంది. రూపాయి ఎందుకు పడిపోతున్నదని అడిగితే..యుక్రెయిన్ యుద్ధం, అమెరికాలో ఫెడ్ రేట్ల పెంపు అని ప్రభుత్వం చెప్పే సమాధానం కుంటి సాకు మాత్రమే. అవును, అవి కారణాలే కావచ్చు, కానీ మిగిలిన దేశాల కరెన్సీల కంటే రూపాయి వేగంగా పతనమవుతున్నది? ఎందుకంటే మన ఆర్థిక పునాదులు బలహీనంగా ఉన్నాయి. మన ప్రభుత్వం అంతర్గత వ్యవస్థలను సరిచేయకుండా కేవలం విదేశీ కారణాలను ఎండగట్టడం అంటే తన అసమర్థతను కప్పిపుచ్చుకోవడమే. రూపాయి విలువ పడిపోవడం వల్ల అత్యధికంగా నష్టపోయేది మధ్యతరగతి, పేద వర్గాలే. దిగుమతి చేసుకునే ముడిచమురుకు ఎక్కువ ధర చెల్లించాలంటే పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతాయి. రవాణా ఖర్చులు పెరగడం వల్ల నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతాయి. విదేశాల్లో చదువుకునే విద్యార్థుల ఫీజులు భారీగా పెరుగుతాయి. బయటి దేశాల నుంచి వచ్చే ప్రాణరక్షక మందుల ధరలు సామాన్యుడికి అందనంత ఎత్తుకు చేరుతాయి. రూపాయి విలువ పతనం కేవలం గణాంకాల సమస్య కాదు, అది దేశ సార్వభౌమాధికారం, ఆర్థిక భద్రతకు సంబంధించిన విషయం. కానీ మోదీ సర్కార్ వాస్తవాలను దాచిపెట్టి, కేవలం ప్రచారంతో కాలం గడుపుతున్నది. నోట్ల రద్దు నుంచి జీఎస్టీ వరకు వారు చేసిన ప్రయోగాలు వికటించాయి. అప్పుల భారం, నిరుద్యోగం, వ్యవసాయ సంక్షోభం మన దేశాన్ని పీడిస్తున్నాయి. ఒక దేశం కరెన్సీ ఆ దేశ గౌరవానికి చిహ్నం. ఆ గౌరవం నిలబడాలంటే కేవలం మాటలు సరిపోవు, పారదర్శక పాలన, బలమైన ఆర్థిక సంస్కరణలు అవసరం. కరెన్సీ పడిపోతుంటే దేశం కూడా తిరోగమనంలో పయనిస్తున్నట్టే లెక్క. దీనిని ప్రజలు ప్రశ్నించాలి, నిగ్గదీయాలి. ఎందుకంటే ఇది మన దేశం, ఇది మన రూపాయి, ఇది మన భవిష్యత్తు!

# ఇంటర్ బోర్డు రద్దు.. ఎందుకు? ఎవరి కోసం?

విద్యావిధానం అంటే ఒక వర్గానితో, ఒక సమూహానికో వర్తించే సంక్షేమ పథకం కాదు. విద్య అంటే సమాజంలోని పిల్లలంతా సుశిక్షితులైన మానవ వనరుగా రూపొందించే సుదీర్ఘ ప్రక్రియ. పదేండ్ల పాఠశాల విద్య, రెండేండ్ల ఇంటర్మీడియట్ విద్య, తర్వాత డిగ్రీ/వృత్తి విద్య/విశ్వవిద్యాలయ విద్యతో కూడిన సుదీర్ఘ ప్రక్రియ. విద్యారంగంలో మార్పులు చేసే ముందు ప్రభుత్వం కూలంకషంగా చర్చలు జరపాలి. ఆ చర్చల్లో మేధావులు, విద్యావేత్తలు, ఉపాధ్యాయులు, సామాజిక శాస్త్రవేత్తల సూచనలు తీసుకొని, మన సమాజానికి, మన అవసరాలకు అనుగుణంగా మానవవనరులను తయారుచేసే విద్యావిధానాన్ని రూపొందించాలి. రాష్ట్ర ప్రభుత్వం ఏ చర్చా లేకుండా, ఎలాంటి డిమాండ్ లేకుండా 'లేడికి లేచిందే పరుగు' చందంగా 'రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూళ్లు ప్రారంభిస్తాం.. పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభిస్తాం.. స్కిల్ యూనివర్సిటీ, క్రీడా విశ్వవిద్యాలయం స్థాపిస్తాం' అనే ప్రచార ఆర్భాటపు ప్రకటనలతో విద్యావిధానం మెరుగు కాదు. ఇటువంటి ప్రకటనల తర్వాత ప్రభుత్వం విద్యా కమిషన్‌ను ప్రభుత్వం నియమించింది. ఈ కమిషన్ తన పనులను ప్రారంభించి, సిఫారసులను సమర్పించకుండానే ఇంటర్ విద్యను రద్దు చేసి పాఠశాల విద్యాశాఖలో విలీనం చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఇంటర్ తరగతులు రద్దవుతాయని ప్రభుత్వం ఇటీవల ఏకపక్షంగా ప్రకటించింది. కానీ అందుకు తగిన ప్రత్యామ్నాయ ప్రణాళిక ఇంకా ప్రకటించలేదు. పాఠశాల విద్యలో ఇంటర్ తరగతులను విలీనం చేస్తే అక్కడ వసతులు ఎలా ఉండాలి? ఇప్పుడున్న జూనియర్ లెక్చరర్లు, ప్రిన్సిపాళ్లు, ఇతర బోధనేతర సిబ్బందిని ఏంచేస్తారు? వారి సర్వీసు నిబంధనలు ఎలా ఉండాలి? ప్రైవేట్ విద్యాసంస్థలు ఇంటర్ తరగతులను ఎలా నిర్వహించాలి? లేదా ప్రైవేట్ సంస్థలన్నింటినీ పూర్తిగా రద్దు చేస్తారా? ఇవన్నీ సమాధానాలు లేని ప్రశ్నలుగానే మిగిలిపోయాయి! పాఠశాల విద్యలో ఇంటర్ విద్యను విలీనం చేయటానికి తెలంగాణ విద్యాచట్టాన్ని (1982) సవరించాలి. తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యాచట్టాన్ని (1971) రద్దు చేయాలి. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ పరీక్షల విభాగం (ఎస్ఎస్‌సీ బోర్డు), ఇంటర్మీడియట్ విద్యామండలి (ఇంటర్ బోర్డు)ను కలిపి ఒకే ఉమ్మడి బోర్డును ఏర్పాటు చేయాలి. ఉమ్మడి బోర్డుకు తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ బోర్డు (టీజీఎస్ఈబీ)గా




నామకరణం చేయాలని ప్రభుత్వం తొలుత నిర్ణయించింది. ఫలితంగా జూనియర్ కళాశాలలు పాఠశాల విద్య పరిధిలోకి వస్తాయి. తెలంగాణలో ఏటా 5 లక్షల మంది విద్యార్థులు పదో తరగతి పాసవుతున్నారు. వీరిలో 17 శాతం అంటే దాదాపు లక్షకు పైగా ఇంటర్‌తోనే ఆపేస్తున్నట్టు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేట్ కలిపితే 3,325 జూనియర్ కాలేజీలు ఉన్నాయి. వీటిలో ప్రైవేట్ కాలేజీలు 1,482 కాగా, 436 ప్రభుత్వ జూనియర్ కాలేజీలు, 1,002 గురుకులాలు, 475 కేజీబీవీలు, 190 మాడల్ స్కూళ్లు ప్రభుత్వ రంగంలో ఉన్నాయి. గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ నిష్పత్తి 9, 10 తరగతుల్లో 94 శాతంగా ఉండగా, ఇంటర్‌కు వచ్చేసరికి 83 శాతంగా ఉన్నది. పదవ తరగతి పాసైన విద్యార్థుల్లో 16.5 శాతం మాత్రమే ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చేరుతుండగా, 66.5 శాతం మంది ప్రైవేటు జూనియర్ కళాశాలల్లో చదువుతున్నారు. ఇంకా 17 శాతం విద్యార్థులు డ్రాపవుట్లుగా ఉన్నారు. ఇంటర్ విద్య విలీన ప్రక్రియ ద్వారా విద్యార్థుల డ్రాపవుట్లు తగ్గించాలనే బలమైన కారణంగా ప్రభుత్వం చెప్పుకొస్తున్నది. పాఠశాల విద్య పూర్తిచేసిన విద్యార్థులు పైచదువుల కోసం తమ ప్రాంతం నుంచి సుదూరంగా ఉన్న కళాశాలలకు వెళ్లాల్సి వస్తున్నదని, సరైన రవాణా సౌకర్యాలు లేకపోవటంతోనే విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని అధికారులు వివరిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్ విద్య అందుబాటులో లేకపోవటంతోనే టెన్త్ తర్వాత బాలికలు చదువు ఆపేస్తున్నారని అంటున్నారు. 12వ తరగతి వరకు ఒకే ప్రాంగణంలో విద్య అందించటం వల్ల డ్రాపవుట్ల సంఖ్య తగ్గుతుందని, ప్రయోగశాలలు, గ్రంథాలయాలు లాంటి సౌకర్యాలను విద్యార్థులు సమర్థంగా ఉపయోగించవచ్చని ప్రభుత్వం చెప్తున్నది. ప్రస్తుతం రాష్ట్రంలో అమల్లో ఉన్న గురుకులాలు, మాడల్ స్కూళ్లు, కేజీబీవీల్లో ఇప్పటికే 12వ తరగతి వరకూ బోధన కొనసాగుతున్నది. 55 ఏండ్లుగా ఇంటర్మీడియట్ విద్య కీలక పాత్ర పోషిస్తూ, ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తూ విద్యార్థులను మెరికల్లా తీర్చిదిద్దుతూ వైద్య, ఇంజినీరింగ్ లాంటి వృత్తి విద్యల్లో రాణించేలా చేస్తున్నది. ఇప్పుడు పాఠశాల విద్యతో విలీనం చేయటం ద్వారా ఈ ప్రత్యేకత తొలగిపోతుంది. ప్రభుత్వం ప్రతి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రారంభించి అన్ని సబ్జెక్టులను పెట్టి, ప్రవేశాలు జరిపి, అధ్యాపకుల నియామకాలతో పటిష్టమైన బోధన జరిగేలా చర్యలు తీసుకుని తల్లిదండ్రుల్లో విశ్వాసం పెంపొందించాలి. అప్పుడే డ్రాపవుట్ల సమస్యలను అధిగమించే అవకాశం ఉంటుంది. ఆ బాధ్యతను వదిలి, రెండు, మూడు కార్పొరేట్ సంస్థల ఒత్తిళ్లకు తలొగ్గేలా ఉన్న ఇంటర్మీడియట్ బోర్డు చర్యలను అదుపు చేయకుండా, మొత్తం ఇంటర్ కోర్సునే తొలగిస్తామని అనటం పాలకుల అవివేకమైన చర్య అవుతుంది.

# బండి భగీరత్ ను వెంటనే అరెస్టు చేయాలి

**ఆమనగల్లులో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ**
**బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

మైనర్ బాలికను లైంగికంగా వేధింపులకు గురిచేసిన కేసులో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరత్ ను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని కోరుతూ బీ ఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పిలుపుమేరకు ఆమనగల్ పట్టణంలో తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ గుప్తా, ఆమనగల్ సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆమనగల్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ కౌన్సిలర్ లు ప్రజలు వేలాదిమంది మహిళలతో కలిసి పెద్ద ఎత్తున హైదరాబాద్ శ్రీశైలం జాతీయ రహదారి గుండా నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మైనర్ బాలికను వేధించిన బండి భగీరత్ ను వెంటనే ఉరితీయాలని డిమాండ్ చేశారు. సామాన్యులకు ఓ న్యాయం రాజకీయ అండతో పలుకుబడి కలిగిన ప్రజా ప్రతినిధులకు ఓ న్యాయమా అంటూ నినాదాలు చేశారు. బండి సంజయ్ డౌన్ డౌన్, ఆడపిల్లలకు భద్రత కల్పించని ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలని డిమాండ్ చేశారు. పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. వెంటనే క్షమాపణ చెప్పి కేంద్ర మంత్రి పదవికి బండి సంజయ్ రాజీనామా చేయాలని




డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు మున్సిపాలిటీ కౌన్సిలర్లు పాపిశెట్టి రాము గుప్త ,ఎనుముల రమేష్, ఎంగలి భాగ్యలక్ష్మి, నాగిళ్ల జగన్, పుల్లారెడ్డి అనూష, వీరయ్య, నాయకులు సయ్యద్ ఖలీల్, సైదులు గౌడ్, అమృతం పాండు, సతీష్, శ్రీను, జంతుక కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం కలుగుతుంది

**క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

వెల్దండ మండలం రాచూరు గ్రామంలో క్రీడా సంబరాలు నెలకొన్నాయి. కార్యక్రమంలో పాల్గొన్న యువకులు ఉత్సాహంగా జట్ల పరిచయ కార్యక్రమం నిర్వహించగా, మొదటి బహుమతి ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి 35,000 వేలు ఇవ్వగా రెండవ బహుమతి బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు నాగుల్ నాయక్ 20,000 , వేలు , మూడవ బహుమతి 15,000 వేలు మాజీ వైస్ ఎంపిపి అనిల్ కుమార్ ఇవ్వడం జరుగుతుంది ఈ సందర్భంగా .ప్రేక్షకులు చప్పట్లతో అభినందించారు, అలాగే క్రీడాకారుల జెర్సీ ప్రారంభోత్సవం మరియు టాస్ వేసి టోర్నమెంట్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ యువతలో అపారమైన ప్రతిభ దాగి ఉందని, అలాంటి ప్రతిభను వెలికి తీసేందుకు క్రీడా పోటీలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. క్రీడలు కేవలం వినోదం మాత్రమే కాకుండా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి కూడా దోహదం చేస్తాయని తెలిపారు. యువత చదువుతో పాటు క్రీడల్లో కూడా ముందుండాలని సూచించారు. రాచుర్ గ్రామ యువత ఐక్యంగా ముందుకు వచ్చి టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. గ్రామీణ స్థాయిలో ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం ద్వారా ప్రతిభావంతులైన ఆటగాళ్లు వెలుగులోకి వస్తారని తెలిపారు. యువత ప్రతి రంగంలోనూ రాణించాలని, క్రీడల్లో కూడా ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని తెలిపారు. యువత క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఐక్యత మరియు నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. క్రికెట్ వంటి క్రీడలు యువతను చెడు అలవాట్లకు దూరంగా ఉంచి మంచి భవిష్యత్తు వైపు నడిపిస్తాయని పేర్కొన్నారు. ప్రస్తుతం యువత మొబైల్ ఫోన్లు మరియు ఇతర అలవాట్లకు బానిస కాకుండా క్రీడలపై దృష్టి పెట్టడం చాలా అవసరమని అన్నారు. క్రీడల ద్వారా స్నేహభావం, సహకారం మరియు పోటీ తత్వం పెరుగుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వెల్దండ మండల అధ్యక్షులు పుట్ట రాంరెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, జిల్లా నాయకులు నాగులు నాయక్,రాచుర్ గ్రామ సర్పంచ్ శ్రీనివాస్,మాజీ ఎంపీటీసీ గుత్తి వెంకటయ్య,





మాజీ ఉప సర్పంచులు జంగయ్య, నర్సింహా,నాయకులు జోగయ్య, మాజీ ఎంపిటిసి జ్యోతి నిరంజన్,చేర్యాక్ సర్పంచ్ శ్రీనివాసులు,మాజీ ఉప సర్పంచ్ నిరంజన్,శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచ్ అంజి నాయక్, తలకొండపల్లి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి,వార్డు సభ్యులు రమేష్, మల్లేష్,రామ్ అర్జున్, ఆనంద్,రమేష్, జంగయ్య,కొమ్ము నాగయ్య,అశోక్, అంజి మాస్టర్,శంకర్, ప్రవీణ్,సుమన్, శ్రీను,మాజీ ఎంపీటీసీ భీమయ్య,చేర్యాక్ మాజీ ఉప సర్పంచ్ నరసింహ, నరేష్, చంటి, ఆర్గనైజర్ రాజు, శ్రవణ్, ప్రహ్లాద్ , సాయి, నాయకులు కృష్ణ, లచ్చిరాం, మహేష్,పొతేపల్లి డీలర్ వెంకటయ్య,మండల పార్టీ నాయకులు,కార్యకర్తలు స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు, యువజన సంఘ సభ్యులు మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

# పడకల్ గ్రామంలో ఘనంగా బడిబాట కార్యక్రమం..




**కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్ దోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

తలకొండపల్లి మండల పరిధిలోని పడకల్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలు భాగంగా బడిబాట కార్యక్రమం ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ సునీత ప్రభాకర్ రెడ్డి హాజరై బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రామంలో వారు ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులతో కలిసి గ్రామంలో బడిబాట కార్యక్రమం నినాదాలు చేస్తూ పర్యటించారు.సందర్భంగా వారు మాట్లాడుతూ.బడి ఈడు పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలలో చేరాలని విద్యతోనే ఆర్థిక పరిపుష్టి సాధించవచ్చని వారు కొనియాడారు. విద్య ద్వారా పేదరిక నిర్మూలనతో పాటు ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని విద్యతో సమాజంలో కీర్తి ప్రతిష్టలు పొందవచ్చని వారు తెలిపారు. నేటి సమాజంలో డబ్బుతో కొనలేనిది విద్య ఒక్కటే అని వారు సూచించారు. కాబట్టి చిన్నారులందరని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని గ్రామంలోని తల్లిదండ్రులకు సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సునీత ప్రభాకర్ రెడ్డి ఉపసర్పంచ్ జీనుకుంట్ల రాఘవేందర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాందాస్ మరియు శ్రీనివాస్ సార్ , పాఠశాల చైర్మన్ స్వాతి వార్డ్ సభ్యులు జోగు విజయ్, జల్లెల సుహాసిని, లత్తుపల్లి వసంత, అబ్దుల్ వాజీద్,బండగల్ల చందు, బూరిగాళ్ల రాధిక, చౌటి విమల,జెనిగే నర్సింహా, చౌటి విజయ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు తుళ్ళ తిరుపతి, బషీర్, లక్ష్మినారాయణ, సత్తాయ,మహేష్, యాదయ్య మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు లట్టుపల్లి జగ్గారెడ్డి, మాజీ సర్పంచ్ చౌటి రమేష్ గ్రామ ప్రజలు విద్యార్థులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి కాటన్ మిల్లుల్లో గంజాయి "కలకలం"



**పోలీసుల సోదల్లో బయటపడ్డ గంజాయి ప్యాకెట్లు**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కల్వకుర్తి డిఎస్పి ఎస్ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో కల్వకుర్తి సీఐ నాగార్జున ఎస్సై కురుమూర్తి మరియు 130 మంది పోలీస్ సిబ్బందితో కల్వకుర్తి మండలము మార్చాల గ్రామం మరియు రెడ్య తాండ ఉరుకొండ మండలం లో గల సూర్య లత స్పిన్నింగ్ మిల్ లేబర్ క్వార్టర్స్ లపై కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ లో భాగంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగింది కార్యక్రమంలో 360 క్వటర్స్ ను, 500 మంది వ్యక్తులను సోదా చేయడం జరిగింది. ఇట్టి సోదాలలో కల్వకుర్తి మండలంలోని మీల్లులో ఒక వ్యక్తి వద్ద 10 గ్రాముల గంజాయి దొరకడంతో అతనిపై కేసు నమోదు చేయబడింది అదేవిధంగా ఊరు కొండలోని మిల్లులో ఒక వ్యక్తి వద్ద నుంచి 15 గ్రాముల గంజాయి దొరకడంతో ఆ వ్యక్తిపై కూడా కేసు నమోదు చేయడం జరిగింది.. ఈ సందర్భంగా డిఎస్పి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, ఒరిస్సా బీహార్ రాష్ట్రాల నుండి వస్తున్న లారీలలో గంజాయి సరపర జరుగుతుందని హెచ్చరిక చేయడం జరిగింది ఎవరైనా యువకులు మరియు ఇతర వయసుల వారు గాంజా లేదా ఇతర మాదకద్రవ్యాలను సేవించిన లేక అమ్మిన కొన్న వాటి వ్యక్తులపై కఠినమైన చర్యలు చట్టపరంగా తీసుకోవడం జరుగుతుంది కాబట్టి అందరూ ఇట్టి మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ మీ విలువైన ఆరోగ్యాన్ని కాపాడు కావాలని సూచించడం జరిగింది.

## విద్యా వారోత్సవాల సందర్భంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో సీసీఈ ఆదేశాల మేరకు విద్యా వారోత్సవాల్లో భాగంగా 5వ రోజు గురువారం కల్వకుర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శార్వాణి ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 2008 నుండి 2026 వరకు డిగ్రీ విద్యను పూర్తి చేసిన విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనానికి అధ్యక్షునిగా ఆరిఫ్ని నియమించారు. వీరి ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థులందరూ ఒక గ్రూపుగా ఏర్పడి కళాశాలకు తమ సహాయ సహకారాలు అందించి కళాశాల అభివృద్ధికి తోడ్పాటునందిస్తామని హామీ ఇచ్చారు. సమావేశంలో తమ పూర్వ జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. పూర్వ విద్యార్థుల అధ్యక్షునిగా ఎన్నికైన ఆరిఫ్ ని కళాశాల తరపున శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరిక



**సర్పంచ్ నీ పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

ఆమనగల్ మున్సిపల్ పరిధిలో స్థానిక కళ్యాణి గార్డెన్ ఫంక్షన్ హాల్లో కల్వకుర్తి శాసనసభ్యులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆమనగల్ మండలశీ లోని ఆకుతోటపల్లి గ్రామ సర్పంచ్ నరేందర్ రెడ్డి ఉప సర్పంచ్ మరియు వార్డ్ సభ్యులు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు ప్రజా ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు పార్టీలు చేరానని అన్నారు, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నేతత్వంలో పనిచేస్తామని అన్నారు, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లు గ్రామానికి 50 ఇండ్లు కేటాయించాలని కోరారు. ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ తప్పకుండా మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు, కార్యక్రమంలో రాష్ట్ర పిసిసి సభ్యులు మైసిగండి శ్రీనివాస్ గౌడ్, ఆమనగల్ మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్, మిఠాయిపల్లి కౌన్సిలర్ అనిత శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, యాట నరసింహ, నిట్ట నారాయణ, గూడూరు శ్రీనివాసరెడ్డి, విజయ్ నాయక్, గుర్రం కేశవులు,వసప్పుల మనయ్యా, బిచ్చ నాయక్, కో ఆప్షన్ మెంబర్ ఖాదర్, కృష్ణ నాయక్, కసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కాలే మల్లయ్య, అన్ని గ్రామల సర్పంచులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, వార్డ్ సభ్యులు ఆమనగల్ మున్సిపాలిటీ, మరియు అన్ని మండలాల, రాష్ట్ర పార్టీ నాయకులు పాల్గొన్నారు

## వివిధ శుభకార్యాలలో పాల్గొన్న ద్యాప విజిత రెడ్డి

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)



వెల్దండ మండల కేంద్రము లో నూతన పట్టు వస్త్ర అలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన మాజీ మార్కెట్ చైర్మన్ విజితా రెడ్డి అనంతరం వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# గ్రామీణాభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి,

**గ్రామాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన కలెక్టర్, ఎమ్మెల్యే**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

ఉరుకొండ మండలశీలోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనుల పరిశీలన,జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, నాగర్‌కర్నూల్ జిల్లా ఉరుకొండ మండలం రాచాలపల్లి, రేవల్లి, గుడి గాని పల్లి గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులను గురువారం జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, తోకలిసి జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్,ఉదయం ఏడు గంటలకే గ్రామాలకు చేరుకున్న అధికారులు గ్రామంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను క్షుణ్ణంగా పరిశీలించి పనుల పురోగతిపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన కలెక్టర్, పనులు వేగంగా పూర్తి చేసి అర్హులైన ప్రతి కుటుంబానికి గృహ సౌకర్యం కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఇళ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిర్మాణ సామగ్రి సరఫరా, సాంకేతిక సహాయం విషయంలో అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. అనంతరం గ్రామాల్లో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని పనులను శాశ్వత పరిష్కారంగా చేపట్టాలని సూచించారు. గ్రామాల్లో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా డ్రైనేజ్ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేసేలా నాణ్యమైన నిర్మాణం చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.



మిషన్ భగీరథ తాగునీటి సరఫరా వ్యవస్థను కూడా పరిశీలించిన కలెక్టర్, ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు నిరంతరాయంగా అందేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. నీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా పైప్‌లైన్ వ్యవస్థను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామాల్లో సీసీ రోడ్ల పనులను మంజూరుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ,గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాల మెరుగుదల కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని, ప్రజాధనం వృథా కాకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని హెచ్చరించారు. ఈ సందర్భంగా జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల సమగ్రాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందన్నారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యలను నేరుగా గ్రామాల్లోకే వెళ్లి తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ పథకాల ద్వారా పేదలకు ఇళ్లు, తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్య సౌకర్యాలు అందించడం ద్వారా గ్రామాల రూపురేఖలు మారుతున్నాయని, అధికారులు ప్రజలతో సమన్వయంతో పనిచేసి పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సూచించారు. గ్రామ పర్యటన సందర్భంగా స్థానిక ప్రజలు పలు సమస్యలను జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వాటిపై స్పందించిన అధికారులు సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఈ పర్యటనలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దేవ సహాయం, పీడీ హౌసింగ్ సంగప్ప, డీపీవో శ్రీరాములు, కల్వకుర్తి ఆర్డీవో జనార్దన్ రెడ్డి, ఉరుకొండ తహసీల్దార్ యూసుఫ్ అలీ, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# తేమ శాతం పరిశీలించి ధాన్యం కొనుగోలు చేయాలి

**రైతుల సమస్యల పరిష్కారానికి అధికారులు అప్రమత్తంగా ఉండాలి,**
**కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి,**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

నాగర్‌కర్నూల్ జిల్లా ఉరుకొండ మండలం రాచాలపల్లి గ్రామ పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి గ్రామంలో వరి ధాన్యాన్ని ఆరబెడుతున్న రైతు వద్దకు వెళ్లి పంట దిగుబడి, ధాన్యం నాణ్యత, కొనుగోలు కేంద్రాలకు తరలింపు ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువెళ్లే ముందు తప్పనిసరిగా తేమ శాతం సరిచూసుకోవాలని రైతులకు సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్దేశిత తేమ శాతం ఉన్న ధాన్యాన్నే వెంటనే కొనుగోలు చేస్తారని తెలిపారు. అలాగే ధాన్యంలో, రాళ్లు, మట్టి లేకుండా శుభ్రంగా ఉంచితే కొనుగోలు ప్రక్రియ వేగంగా పూర్తవుతుందని వివరించారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉంటే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు జరుగుతుందని, ధాన్యం సేకరణ పూర్తైన తర్వాత 48 గంటల్లోనే రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని కలెక్టర్ తెలిపారు. రైతులు మధ్యవర్తులను ఆశ్రయించకుండా నేరుగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకే ధాన్యం తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ, రైతులకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. రైతులు పండించిన ప్రతి





గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వెంటనే పరిష్కరించేలా అధికారులు పనిచేయాలని ఆదేశించారు. అనంతరం గుడి గాని పల్లి గ్రామంలో శిథిలావస్థకు చేరుకున్న ప్రాథమిక పాఠశాల భవనాన్ని గ్రామస్తులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రమాదకరంగా మారిన భవనాన్ని తొలగించి, నూతన పాఠశాల భవన అనుమతులు ఇవ్వాలని కోరగా, అందుకు అవసరమైన చర్యలు వెంటనే తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దేవ సహాయం, పీడీ హౌసింగ్ సంగప్ప, డీపీవో శ్రీరాములు, కల్వకుర్తి ఆర్డీవో జనార్దన్ రెడ్డి, ఉరుకొండ తహసీల్దార్ యూసుఫ్ అలీ, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిరుపేద కుటుంబ ఇంటి నిర్మాణానికి చేయూత



**బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

తలకొండపల్లి మండలశీ లోని దేవుని పడకల్ గ్రామానికి చెందిన రాజా మోని లక్ష్మయ్య తండ్రి పో షయ్య, నిరుపేద కుటుంబానికి చెందిన వారు కావడంతో వారు నిర్మించుకున్న ఇంటి నిర్మాణం అసంపూర్తిగా మిగిలిపోవడంతో స్థానిక సర్పంచ్ అనిత మల్లేష్ ని సంప్రదించగా వెంటనే రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వై స్ చైర్మ న్ ఉప్పల వెంకటేష్ నీ సంప్రదించగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇండ్ల నిర్మాణంలో భాగంగా సిమెంట్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ కి, ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కానుగుల అనిత మల్లేష్ ఉప సర్పంచ్ అంబటి వెంకటేష్ వార్డ్ సభ్యులు స్వామి గౌడ్, మాధవి, మల్లేష్, మాధవి, మహేష్, చంద్రమౌళి,తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడపడుచు వివాహానికి అండగా సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

తలకొండపల్లి మండలం లింగరావుపల్లి గ్రామానికి చెందిన టేకురి రత్నమ్మ గణేష్ రెండవ కూతురు స్వాతి విహానికి 10.000 పది వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన గ్రామ సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి టేకురి రత్నమ్మ గణేష్ నిరుపేద కుటుంబానికి చెందినవారు కావడంతో ఆర్థిక పరిస్థితి తెలుసుకున్న సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి ప్రతి పేదింటి ఆడబిడ్డకు అండగా ఉంటానని హామీ ఇవ్వడం జరిగింది.టేకురి రత్నమ్మ గణేష్ కుటుంబ సభ్యులు సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదలు తెలిపారు ఈ కార్యక్రమం క్రమంలో సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి రత్నమ్మ చెన్నమ్మ స్వాతి రబ్బానీ తదితరులు పాల్గొన్నారు.

## తుల్జా భవాని అమ్మవారి ఆశీస్సులు తండా ప్రజలపై ఉండాలి



**ఆలయ నిర్మాణానికి విరాళం అందజేసిన గోలి శ్రీనివాసరెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

వెల్దండ మండలం లోని ఉబ్బల గట్టు తాండ గ్రామపంచాయతీ జానలా గడ్డ తాండ లో తుల్జా భవానీ గుడి నిర్మాణానికి 25,000 వేల రూపాయలు అందజేసిన రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి మరియు బీఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు నాగులు నాయక్ 10,000 రూపాయలు అందజేశారు. కార్యక్రమంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,తండలలో ఆలయాలకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అమ్మవారి ఆశీర్వాదం తండ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని రాష్ట్ర పుడు కమిషన్ చైర్మన్ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో,వెల్దండ మండల అధ్యక్షులు పుట్ట రాంరెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, జిల్లా నాయకులు నాగులు నాయక్, జోగయ్య, మాజీ ఎంపిటిసి జ్యోతి నిరంజన్, చెరుకూరు సర్పంచ్ శ్రీనివాసులు, మాజీ ఉప సర్పంచ్ నిరంజన్,మాజీ సర్పంచ్ సాజ్య నాయక్, శ్రీనివాస్ రెడ్డి మాజీ సర్పంచ్ అంజి నాయక్, కొమ్ము నాగయ్య, అశోక్,అంజి మాస్టర్, శంకర్, ప్రవీణ్, గోప్య,హనుమతు, రాగ్య,లాలు, తావుర్య, సూర్య,సుమన్, శ్రీను,వార్డు సభ్యులు ఆనంద్,రమేష్, జంగయ్య,తాండ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్యమిత్రుడి కుమార్తె పెళ్లికి చేయూత

**రూ.66,500 ఆర్థిక సహాయం అందించిన చిన్ననాటి స్నేహితులు**

**అగ్నిధార న్యూస్,( రామగుండం):**

బాల్యమిత్రుడి కుటుంబం కష్టాల్లో ఉందని తెలుసుకున్న చిన్ననాటి స్నేహితులు మానవత్వాన్ని చాటుకున్నారు. స్నేహితుడి కుమార్తె వివాహానికి కలిసి ఆర్థిక సహాయం అందించి ఆదర్శంగా నిలిచారు. గోదావరిఖని తిలక్‌నగర్‌కు చెందిన సానం రాజమౌళి అనారోగ్యంతో కొంతకాలం క్రితం మృతి చెందాడు. ఆయనకు ముగ్గురు కుమార్తెలు ఉండగా, కుటుంబ బాధ్యతలన్నీ భార్యపై పడ్డాయి. కష్టపడి ముగ్గురు కుమార్తెలను చదివించిన ఆమెకు పెద్ద కుమార్తె వివాహం నిశ్చయమైనప్పటికీ ఆర్థిక ఇబ్బందులు ఎదురయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న 1985--86 విద్యాసంవత్సరంలో ఎనిమిదవ కాలనీ సింగరేణి పాఠశాలలో కలిసి చదివిన బాల్యమిత్రులు స్పందించారు. అందరూ కలిసి రూ.66,500 ఆర్థిక సహాయం అందించి కుటుంబానికి అండగా నిలిచారు. సహాయం అందించిన వారిలో పోతరాజు రవి, అన్వర్, శ్రీధర్, యాదగిరి, నారాయణ, సత్యనారాయణ, వెంకట్‌రెడ్డి, సలీం, సుదర్శన్, మోహన్, ఏ. తిరుపతి, రామలక్ష్మి, పద్మ, ఏ. రాజయ్య, కె. రాజయ్య, కోటేష్, స్వర్ణ, సంగీత, కుసుమ తదితరులు ఉన్నారు. స్నేహితుల సహకారంపై కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కష్టకాలంలో ముందుకొచ్చిన బాల్యమిత్రుల సేవా భావాన్ని స్థానికులు అభినందించారు.



## వృద్ధురాలికి ఆర్థిక సహాయం అందజేసిన గోలి శ్రీనివాస్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

వెల్దండ మండలం చేదురు పల్లి గ్రామానికి చెందిన లింగమ్మ అనారోగ్యం తో బాధపడుతున్న విషయం స్థానిక టిఆర్ఎస్ పార్టీ నాయకులు ద్వారా విషయం తెలుసుకున్న రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి లింగమ్మను పరామర్శించి, వైద్య ఖర్చుల నిమిత్తం 5000 రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో, బీఆర్ఎస్ వెల్దండ మండల అధ్యక్షులు పుట్ట రాంరెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, జిల్లా నాయకులు నాగులు నాయక్, జోగయ్య, మాజీ ఎంపిటిసి జ్యోతి నిరంజన్, చెరుకూరు సర్పంచ్ శ్రీనివాసులు, మాజీ ఉప సర్పంచ్ నిరంజన్, శ్రీనివాస్ రెడ్డి మాజీ సర్పంచ్ అంజి నాయక్, కొమ్ము నాగయ్య, అశోక్, అంజి మాస్టర్, శంకర్, ప్రవీణ్, సుమన్, శ్రీను,వార్డు సభ్యులు ఆనంద్,రమేష్, జంగయ్య,మాజీ ఎంపీటీసీ భీమయ్య,చేర్యాక్ మాజీ ఉప సర్పంచ్ నరసింహ, చెదురుపల్లి సర్పంచ్ దస్సింగ్, ఉప సర్పంచ్ సహదేవ, శివ, రాజు జానీ, మహేష్,పొతేపల్లి డీలర్ వెంకటయ్య,మండల పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి స్లాబ్ పనులను ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

**మార్కెట్ కమిటీ డైరక్టర్ చర్ల వెంకట్రాం రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

తలకొండ పల్లి మండలశీలోనీ వెల్జాల్ గ్రామంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహాకారంతో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఇంటి పై కప్పు పనులు ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్కెట్ డైరక్టర్ చర్ల వెంకట్రం రెడ్డి మాజీ ఉప సర్పంచ్ అజీమ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇల్లు లేని నిరుపేదలకు అందరికీ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుంది అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు , అశోక్ బాబు నర్సింలు, పుల్జాల విష్ణు, టీ.కృష్ణయ్య గౌడ్ ఈ కార్యక్రమంలో, మాజీ ఎంపీటీసీ అంబాజీ,నాయకులు దశరథం, రాజు, వెంకటయ్య, జగ్గయ్య, జనార్దన్ రెడ్డి,అంజయ్య, మదనాచారి తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటా

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

తలకొండపల్లి మండలం మాదాయ పల్లి గ్రామనికి చెందిన గుండె భాస్కర్ గౌడ్ వారం రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరిగింది. గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు తుడుం భాస్కర్ ద్వారా విషయం తెలుసుకున్న తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోకూరి ప్రభాకర్ రెడ్డి మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 3000 మూడువేల రూపాయలు ఆర్థిక సహాయం స్థానిక నాయకుల ద్వారా అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ చిల్కం ఆంజనేయులు, వార్డు సభ్యులు మాదిగట్ల యాదయ్య, భూషమోని చంద్రమౌళి, భయ్యా గౌరయ్య, తుడుం భాస్కర్, బయ్యా ఇస్తరి చిల్కం మల్లేష్. చిల్కం రవికుమార్, గుండె శేఖర్. గుండె శ్రీను,గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షమా - కేంద్ర హోం మంత్రి బండి సంజయ్ పక్షమా..

అగ్నిధార న్యూస్ కమన్పూర్

బహుజన్ సమాజ్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జి జనగామ రవికుమార్ జిల్లా కోశాధికారి పులిపాక బొంద్యాలు

**గురువారం కమాన్ పూర్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ**

మైనర్ అమ్మాయిపై అత్యాచారాచానికి పాల్పడిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ ను కాంగ్రెస్ ప్రభుత్వం అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఒకవేళ బండి భగీరథ్ ను అరెస్ట్ చేయని పక్షంలో ఊరురా రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షమా...., డబ్బునోళ్ళ పక్షమా..., అధికార బీజేపీ పక్షమా.... అనీ స్పష్టంగా గ్రామాల్లో ప్రచారం చేస్తామని హెచ్చరించారు. అట్లాగే బండి భగీరథ్ ను అరెస్ట్ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షం అనీ నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. ఒకవేళ కాంగ్రెస్ ప్రభుత్వం బండి సంజయ్ కుమారున్ని కాపాడితే రానున్న ఎన్నికల్లో, పూజ -గ్రూజ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనీ ప్రజలు చిత్తూచిత్తుగా ఓడిస్తారని పేర్కొన్నారు అదేవిధంగా కవిత గారు నిన్న మీడియా మిత్రులతో మాట్లాడుతూ బండి భగీరత్ రాజకీయ నాయకుడు కాదు పసిపిల్లగాడు తనను రాజకీయంలోకి లాగాకూడదు

అంటూ చేసిన వాక్యాలు చాలా బాధాకరమైన విషయం




కవిత గారు మీకు కూడా ఒక కూతురు ఉండుంటే తనపై లైంగిక దాడి జరిగి ఉంటే ఇలాగే మాట్లాడేవారా దిశా లైంగిక దాడి విషయంలో నలుగురిపై కాల్పులు జరిపి చంపిన విషయం అందరికీ తెలిసినదే అగ్రవర్ణాలకు ఒక న్యాయం బీసీలకు ఒక న్యాయమా ఉరుకునేదే లేదు వెంటనే బండి భగీరథ ను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచాలని బహుజన్ సమాజ్ పార్టీ డిమాండ్ చేస్తుంది ఈ ప్రెస్ మీట్ లో కమాన్ పూర్ మండల అధ్యక్షులు నాస్తిక్ రాంషాన్ ఉపాధ్యక్షులు గజ్జల సురేష్ పులిపాక సాగర్ పాల్గొన్నారు


# కొను ' గోల్ ' మాల్ ధాన్యం తరుగు పేరుతో కోతలు.

అధికారుల పర్యవేక్షణ అంతంత మాత్రమే.
ఆగ్రహం వ్యక్తం చేస్తున్న రైతులు
కాంటాలకు తాళం వేసిన వైనం.
ఉన్నతాధికారులు దృష్టి సారించాలి ఏం జరుగుతుందో తేలాలి.

అగ్నిధారన్యూస్ పెద్దపల్లిజిల్లా క్రైమ్:

పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గం పాలకుర్తి మండలం కన్నాల పిఏసిఎస్ పరిధిలోని పాలకుర్తి ధాన్యం కొనుగోలు కేంద్ర నిర్వహణ రోజుకో వివాదాస్పదమైన మలుపులు తిరుగుతుంది. నిన్న మొన్నటి వరకు ఆ గ్రామ సర్పంచ్ గతంలో సెంటర్ ఇన్చార్జిగా పనిచేసిన జ్యోతి లా మధ్య వివాదం రాజుకొని వర్గాలుగా విడిపోయి ఒకరి పైన ఒకరు ప్రెస్ మీట్ పెట్టుకొని పోలీస్ స్టేషన్ వరకు వెళ్లిన సంగతి తెలిసిందే, కొనుగోలు సెంటర్ వివాదం చిలికి చిలికి గాలి వాన కావడంతో, ధాన్యం కొనుగోలు నిర్వహణ బాధ్యత పిఏసిఎస్ సీఈవో ఆధ్వర్యంలోకి వెళ్ళిపోయింది. ఇది ఇలా ఉంటే....రైతులు పండించిన ధాన్యం తీసుకొచ్చి కొనుగోలు కేంద్రంలో పోస్తే అధికారులు పట్టించుకోవడంలేదని అమ్మయ్యాలు ముట్ట చెప్పిన రైతుల దాన్యం కొనుగోలు ముందుగా చేపడుతూ ముందుగా తీసుకువచ్చిన రైతుల ధాన్యాన్ని విస్మరిస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ రెండు రోజుల క్రితం ధాన్యం జోకే కాంటాలకు తాళం వేశారు. అధికారులు అక్రమాలకు పాల్పడుతున్నారంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాలకుర్తి కి చెందిన మాదాసు భూమయ్య అనే రైతు తన దాన్యం మొత్తం ఒక లారీలో 698 బస్తాలు ఒక్కొక్క బస్తా 41 కిలోల 200 గ్రాముల వరి ధాన్యం ఉదయం హమాలీలు తూకం వేశారు. సాయంత్రం పెద్దపల్లిలోని పద్మావతి మిల్లుకు అదే వరి ధాన్యం లోడును సీఈవో పంపించారు. ఉదయం ధాన్యం జోకినప్పుడు రైతుకు ఇచ్చిన ట్రక్ షీట్ ప్రకారం 279.6 క్వింటాళ్ల ధాన్యం, రికార్డ్ చేయబడింది. అదే 698 బస్తాల వరి ధాన్యం లారీని పద్మావతి





మిల్లు వద్ద వే బ్రిడ్జి వేసినప్పుడు 273.5 క్వింటాళ్లుగా నమోదు కాబడింది. అంటే ఇక్కడ ఉదయం కేంద్రంలో జోగినప్పుడు మొత్తం ధాన్యం 27920 కిలోల ధాన్యం సాయంత్రానికి 27350 కిలోల ధాన్యంగా మారిపోయింది. దాదాపు ఆరు క్వింటాళ్ల ధాన్యం తగ్గిపోయింది. ఇక్కడ మరొక ట్విస్ట్ ఏంటంటే.. రైతు మాదాసు భూమయ్య ఇదే విషయమై కన్నాల సీఈవో సదానందంను అడిగితే 30 బస్తాల ధాన్యం షాట్ వచ్చిందని ఆలోచించుకోమని అన్నాడని రైతు తన ఆవేదనను అగ్నిధారతో చెప్పుకున్నాడు. ఇలాంటి బాధిత రైతులు గ్రామంలో ఇంకా ఉన్నట్లు తెలిసింది. స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, కలెక్టర్లకు ,అధికారులకు, వీడియో కాన్ఫిరెన్స్ లు పెట్టి రైతులను అధికారులు గాని దళారులు గాని ఇబ్బందులు పెడితే సహించేది లేదంటూ హెచ్చరికలు జారీ చేస్తున్నప్పటికీ ఇలాంటి అక్రమాలు జరగడం దేనికి సంకేతం ఇదే విషయమై కన్నాల సీఈవో సదానందంకు వివరణ కోసం ఫోన్ చేస్తే స్పందించలేదు. ఏది ఏమైనా గందరగోళంగా ఉన్న పాలకుర్తి పిఏసిఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రంపై స్వయంగా జిల్లా కలెక్టర్ లేదా, జిల్లా అధికార యంత్రాంగం దృష్టి సారించి చక్కదిద్దాలి. తూకం పేరుతో నష్టపోయిన భూమయ్య ఇతర రైతులను విచారించి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలి. ఇక్కడ ఏం జరుగుతుందో తేలాల్సిన అవసరం.

## రూ. 2.58 లక్షల డ్రగ్స్ పట్టివేత..

ఎం డి ఎం ఏ, ఓ జి కుష్, చెరస్ డ్రగ్స్ ను స్వాధీనం.

కారుతోపాటు ఇద్దరి అరెస్ట్..



**కుత్బుల్లాపూర్ :** బడా బాబుల పిల్లల కు డ్రగ్స్ అమ్మకాలు జరిపి భారీగా సొమ్ము చేసుకుంటున్న ఇద్దరు వ్యక్తులను ఎక్సైజ్ ఎస్ టి ఎఫ్ బి టీం ఇద్దరు ఎస్ఐలు సిబ్బంది కలిసి అరెస్ట్ చేశారు. సూరారం కొంపెల్లి హై టెన్షన్ రోడ్ లో డ్రగ్స్ అమ్మకాలు జరుపుతున్నారని సమాచారం మేరకు ఎస్టిఎఫ్ బి టీం ఎస్సై బాలరాజు, సంధ్య లతో పాటు సిబ్బంది తనిఖీలు చేపట్టారు. పక్కా సమాచారం మేరకు ఇనోవా కారును గుర్తించి నిలిపి తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో కారులో ఉన్న ప్రవీణ్ వద్ద బెంగళూరు నుంచి కొనుగోలు చేసుకుని తీసుకువచ్చిన 3.24 ఎటఎజీ డ్రగ్సును, ఎలిజర్ అలియాస్ సన్నీ వద్ద 36.90 ఓ జి కుష్ 7.73 గ్రాముల చెరస్ ను స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్ తో పాటు టవేటో కార్ ను కూడా సీజ్ చేశారు. పట్టుకున్న డ్రగ్స్ విలువ రూ. 2.58 లక్షలు గా ఉంటుందని అంచనా వేశారు. నిందితులను డ్రగ్స్ ను కుత్బుల్లాపూర్ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు ఎస్ టి ఎఫ్ బి టీం లీడర్ ప్రదీప్ రావు తెలిపారు.

## నీట్ ప్రశ్నపత్రం లీక్‌పై ప్రధాని స్పందించాలి

**విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడొద్దు**

**: ఎరుకల రాజన్న**

అగ్నిధార న్యూస్ ,(రామగుండం):



దేశవ్యాప్తంగా తీవ్ర ఆందోళనకు దారితీసిన జాతీయ అర్హత-ప్రవేశ పరీక్ష (నీట్) ప్రశ్నపత్రాల లీకేజీ ఘటనపై కేంద్ర ప్రభుత్వం తీరును ప్రముఖ ప్రజాస్వామికవాది ఎరుకల రాజన్న తీవ్రంగా ఖండించారు. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టిన ఈ వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోడీ మౌనం వీడి దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విద్యార్థులు సంవత్సరాల పాటు కష్టపడి, భారీ ఖర్చులతో శిక్షణ పొందుతున్న సమయంలో ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం బాధాకరమన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా విద్యార్థుల శ్రమ వృథాగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో పరీక్షల నిర్వహణపై ప్రజలకు నమ్మకం దెబ్బతింటోందని, గత కొన్నేళ్లుగా వరుసగా ప్రశ్నపత్రాల లీకేజీలు వెలుగుచూడడం వ్యవస్థ వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. ప్రపంచ స్థాయి అభివృద్ధి గురించి మాట్లాడే కేంద్ర ప్రభుత్వం, పారదర్శకంగా పరీక్షలు నిర్వహించడంలో విఫలమవడం దురదృష్టకరమన్నారు. ఈ కుంభకోణంపై సమగ్ర దర్యాప్తు జరిపించి అసలు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని రాజన్న డిమాండ్ చేశారు. జాతీయ అర్హత-ప్రవేశ పరీక్ష కుంభకోణానికి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి పదవి నుంచి తప్పుకోవాలని కోరారు. అలాగే సుప్రీంకోర్టు సిట్టింగ్ న్యాయమూర్తితో విచారణ చేపట్టి బాధిత విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసే ఘటనలను ప్రజాస్వామిక శక్తులన్నీ కలిసికట్టుగా ఎదుర్కోవాల్సిన అవసరం ఉందని ఎరుకల రాజన్న పిలుపునిచ్చారు.

## టి పి టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ షబ్బీర్ అలీ మాతృమూర్తి కన్నుమూత

రాష్ట్ర వ్యాప్తంగా తరలివచ్చిన ఉపాధ్యాయ లోకం, టీపీటీఫ్ ప్రతినిధులు
తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన జిల్లా అధ్యక్షులు
ఆవుల రాజేష్ యాదవ్.?

అగ్నిధారన్యూస్ గోదావరిఖని14

తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ షబ్బీర్ అలీ మాతృమూర్తి గురువారం ఉదయం 9 గంటల సమయంలో అనారోగ్యంతోకన్నుమూశారు. ఆమె మరణ వార్త వినగానే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ ఉపాధ్యాయుల్లో ఒక్కసారిగా విషాదం నెలకొంది. నల్గొండ జిల్లా శాలిగౌరారం మండలం ఆకారం గ్రామంలోని వారి స్వగృహానికి పార్థివ దేహాన్ని తరలించగా, రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి ఫోరం నాయకులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలోతరలివచ్చారు. మాతృమూర్తి పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భయ్యా శివరాజ్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఆవుల రాజేష్ యాదవ్ మాట్లాడుతూ....

షబ్బీర్ అలీ మాతృమూర్తి మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.? ఒక బలమైన ఉద్యమకారుడిని సమాజానికి అందించిన తల్లినికోల్పోవడం చాలా బాధాకరం అని. ఈ కఠిన సమయంలో షేక్ షబ్బీర్ అలీ, వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. మరణవార్త తెలిసిన వెంటనే వివిధ జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు, ఇతర ముఖ్య నాయకులు ఆకారం గ్రామానికి చేరుకుని షబ్బీర్ అలీని పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మరియుపవిత్రమైన మీ ఆత్మకు శాంతి చేకూరాలని పెద్దపల్లి జిల్లా పక్షాన ప్రగాఢ సానుభూతిని జిల్లా నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో. పిఐడిపి రాష్ట్ర అధ్యక్షుడు కేతరాజు శంకర్, టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భయ్యా శివరాజ్, కోశాధికారి నవీన్,సాంస్కృతిక శాఖ రాష్ట్ర కార్యదర్శి తిరుమలేశ్,ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు చంద్రగిరి సునిల్ కుమార్,నల్గొండ జిల్లా అధ్యక్షులు మధుమూర్తి, సంజీవరెడ్డి, చిట్యాల మండల అధ్యక్షులు నర్రా భిక్షం రెడ్డి,కూనురుమధు,సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అలీ, జనగామ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ యాకుబ్ పాష, వర్కింగ్ ప్రెసిడెంట్స్ సాయి, సునీల్, తదితరులు ఉన్నారు.

## జీవన్ రెడ్డిని కలిసిన దాసరి ఉష



అగ్నిధారన్యూస్ పెద్దపల్లి,మే 14

బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జీవన్ రెడ్డిని పెద్దపల్లి బీసీ జేఏసీ చైర్మన్, బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆమెతో పాటు బీఆర్ఎస్ నాయకులు పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా దాసరి ఉష మాట్లాడుతూ పార్టీ అభివృద్ధిలో జీవన్ రెడ్డి కృషి వెలకట్టలేనిదని,ఆయన నాయకత్వంలో క్షేత్రస్థాయిలో పార్టీ సభ్యత్వ నమోదును ముమ్మరం చేస్తామని పేర్కొన్నారు.ప్రజా సమస్యల పరిష్కారంలోనూ,పార్టీని ప్రజలకు మరింత చేరువ చేయడంలోనూ ఆయన అందిస్తున్న సహకారం స్ఫూర్తిదాయకమని కొనియాడారు. కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటూ,రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేస్తామని ఈ సందర్భంగా ఆమె స్పష్టం చేశారు.జీవన్ రెడ్డిని కలిసిన వారిలో బీఆర్ఎస్ సర్పంచులు మచ్చ అరుణ నాగరాజు,బుషి సదాశివ రెడ్డి,గ్రామ అధ్యక్షులు రావుల స్వామి గౌడ్,దాడి ఐలయ్య,ఉప సర్పంచ్ లోనే సదయ్య,ఉపాధ్యక్షులు పిట్టల సది,యూత్ ప్రెసిడెంట్లు కలవేన మహేష్, కలవేన రాము,ఫిట్ అండ్ ఫ్యూచర్ క్లబ్ ప్రెసిడెంట్ మచ్చ రాహుల్,స్వేరో జిల్లా ప్రెసిడెంట్ మల్లారపు మహేందర్,కామిడి సంధ్య వెంకట్ రెడ్డి,కామిడి రవీందర్ రెడ్డి, కాసర్ల హనుమంత రెడ్డి,వార్డు సభ్యులు శ్రవణ్,మీడియా ఇన్చార్జి అబ్దుల్ మాలిక్,మహేందర్,హరీష్,ఫిట్ అండ్ ఫ్యూచర్ క్లబ్ నాయకులు ఉమాపతి,పవన్,అవినాష్, అక్షయ్,గణేష్,సంజయ్, రాహుల్,అశోక్,రమేష్, అజీమ్,సాగర్,చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీల హక్కుల సాధనలో వి.హెచ్ సేవలు చిరస్మరణీయం



ప్రభుత్వ సలహాదారుగా బాధ్యతలు స్వీకరించిన వి. హనుమంతరావుకు శుభాకాంక్షలు

అగ్నిధార న్యూస్,(రామగుండం):

బీసీ సంక్షేమ శాఖ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా నియమితులై గురువారం సచివాలయంలో బాధ్యతలు స్వీకరించిన మాజీ రాజ్యసభ సభ్యుడు వి హనుమంతరావు ను తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీ జనక్ ప్రసాద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి వి. హనుమంతరావు చేసిన విశిష్ట సేవలను గుర్తు చేశారు. ముఖ్యంగా బీసీల జనగణన కోసం ఆయన నిరంతరం సాగిస్తున్న పోరాటం, సామాజిక న్యాయం సాధనకు చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. బీసీల హక్కుల పరిరక్షణలో వి. హెచ్ పాత్ర కీలకమని పేర్కొంటూ, ప్రభుత్వ సలహాదారుగా ఆయన మరింత సమర్థవంతంగా ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు.


## పోలీసుల కళ్ళు కప్పి.. తాండూరు పోలీస్ స్టేషన్ నుండి నిందితుడి పరార్

గత ఐదు రోజుల క్రితం సంఘటన గోప్యంగా ఉంచిన పోలీసులు

నిందితుడి కోసం యూపీకి ప్రత్యేక బృందం

ఇద్దరు సిబ్బందిపై వేటు పడే ఛాన్స్

వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో కిడ్నాప్ కేసులో అరెస్టయిన ఓ నిందితుడు తాండూరు పోలీస్ స్టేషన్ నుండి పోలీసుల కళ్ళుగప్పి పరారైన సంఘటన చోటుచేసుకుంది. యూపీ ముజఫర్ నగర్ కు చెందిన అజీమ్ అనే వ్యక్తి తాండూర్ లోని ఓ ఎయిర్ సెలూన్ లో గత ఆర్నెల్లుగా పనిచేస్తున్నాడు.తాను నివాసం ఉండే ఏరియాలో 17 ఏళ్ల మైనర్ బాలికను ప్రేమ పేరుతో మాయమాటలు



# పెద్ది’ పవర్ ప్లే టూర్ షురూ.. 8 రోజుల్లో 7 నగరాలు, భారీ వేడుకలకి పక్కా స్కెచ్!

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా దర్శకుడు బుచ్చిబాబు సాన తెరకెక్కిస్తున్న ‘పెద్ది’ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న ఈ చిత్రం కోసం అభిమానులు, సినీ ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటివరకు విడుదలైన రెండు గ్లింప్స్, రెండు పాటలు సినిమాపై అంచనాలను మరింత పెంచేశాయి. ముఖ్యంగా ఈ సినిమాలో రామ్ చరణ్ కుస్తీతో పాటు క్రికెట్ ఆడే పాత్రలో కనిపించనున్నారని ఇప్పటికే విడుదలైన విజువల్స్ స్పష్టం చేశాయి. మాస్, ఎమోషన్, స్పోర్ట్స్ అంశాల కలయికగా రూపొందుతున్న ఈ చిత్రంపై రోజురోజుకీ హైప్ పెరుగుతోంది. ఇప్పుడు సినిమాకు సంబంధించిన ప్రమోషన్స్‌ను కూడా భారీ స్థాయిలో ప్లాన్ చేశారు. ఓ అభిమాని “పెద్ది ప్రమోషన్స్ ఎక్కడ?” అంటూ లేఖ రాయగా, దానికి స్పందించిన చిత్రబృందం ‘పవర్ ప్లే టూర్’ పేరుతో ప్రత్యేక ప్రమోషనల్ షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఇందులో ఏ తేదీన ఏ నగరంలో ఈవెంట్ జరుగుతుందో ప్రకటించారు. మే 18న ముంబైలో భారీ వేడుక నిర్వహించి ‘పెద్ది’ ట్రైలర్‌ను విడుదల చేయనున్నారు. దేశవ్యాప్తంగా మీడియా దృష్టిని ఆకర్షించేలా ఈ కార్యక్రమాన్ని ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఆ తర్వాత మే 22న ఉప్పల్ స్టేడియంలో భారీ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ వేడుకలో ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్‌తో ప్రత్యేక సంగీత కచేరీ నిర్వహించబోతున్నట్లు టాక్ వినిపిస్తోంది. మే 23న భోపాల్‌లో ప్రత్యేక పాటల విడుదల కార్యక్రమం ఉండనుండగా, మే 24న బెంగళూరులో మరో భారీ ఈవెంట్ జరగనుంది. అనంతరం మే 28న ఢిల్లీలో, మే 30న చెన్నైలో ప్రమోషనల్ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఇక జూన్ 1న విజయనగరంలో అభిమానులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తున్నారు. సినిమా కథ విజయనగరం నేపథ్యంతో సాగనున్న నేపథ్యంలో అక్కడి ఈవెంట్‌కు ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చినట్లు తెలుస్తోంది. చివరగా జూన్ 2న హైదరాబాద్‌లో భారీ ప్రీ రిలీజ్ వేడుకను అభిమానుల మధ్య నిర్వహించనున్నారు. మొత్తంగా కేవలం 8 రోజుల్లో 7 నగరాల్లో ‘పెద్ది’ ప్రమోషన్స్ ప్లాన్ చేయడం ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. “ఇదే అసలైన పాన్ ఇండియా ప్రమోషన్” అంటూ రామ్ చరణ్ అభిమానులు సోషల్ మీడియాలో సందడి చేస్తున్నారు. ట్రైలర్ విడుదలతో ‘పెద్ది’ ఫీవర్ మరింత పెరగనుందని, విడుదలకు ముందే సినిమా దేశవ్యాప్తంగా భారీ హైప్ సృష్టించడం ఖాయమని సినీ వర్గాలు భావిస్తున్నాయి.



# రష్మిక కష్టాలు .. కాళ్లకు టేప్ వేసుకొని మరి..!

స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న ప్రస్తుతం వరుస భారీ ప్రాజెక్టులతో ఫుల్ బిజీగా ఉన్నారు. ముఖ్యంగా ఆమె నటిస్తున్న యాక్షన్ డ్రామా ‘మైసా’పై ఇప్పటికే సినీ ప్రేక్షకుల్లో మంచి ఆసక్తి నెలకొంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన కేరళ షెడ్యూల్ పూర్తి చేసిన రష్మిక.. అక్కడి అనుభవాలను సోషల్ మీడియాలో అభిమానులతో పంచుకోవడంతో అవి వైరల్‌గా మారాయి. కొచ్చిలో జరిగిన షూటింగ్ గురించి రష్మిక చేసిన పోస్టులు ఇప్పుడు నెటింట చర్చనీయాంశంగా మారాయి. ప్రకృతి అందాలు, అడవులు, జలపాతాలు, ఎత్తైన కొండలు, వర్షాల మధ్య సాగిన షూటింగ్ తనకు జీవితాంతం గుర్తుండిపోయే అనుభవమని ఆమె వెల్లడించారు. ప్రత్యేకంగా ఎత్తైన ప్రదేశాలంటే తనకు భయం ఉన్నప్పటికీ.. ‘మైసా’ సినిమాలో యాక్షన్ సన్నివేశాల కోసం ఆ భయాన్ని ఎదుర్కొంటూ స్పెషల్ ట్రైనింగ్ తీసుకున్నానని రష్మిక తెలిపారు. షూటింగ్ సమయంలో అడవుల్లో ట్రెక్కింగ్, ఔట్‌డోర్ యాక్షన్ ఎపిసోడ్స్, భారీ వర్షాల మధ్య చిత్రీకరణ చాలా కష్టంగా సాగిందని చెప్పారు. ఈ షెడ్యూల్‌లో యాక్షన్ సీన్ల కోసం శారీరకంగా చాలానే శ్రమపడాల్సి వచ్చిందని రష్మిక వెల్లడించారు. మోకాళ్లు, కాళ్లకు టేపింగ్ వేసుకుని కూడా యాక్షన్ సన్నివేశాల్లో పాల్గొన్నానని తెలిపారు. తనతో పనిచేస్తున్న యూనిట్ సభ్యులు కూడా జాగ్రత్తగా ఉండాలని తరచూ చెప్పేదాన్నని గుర్తు చేసుకున్నారు. అయితే ఈ కష్టాల మధ్య కేరళలో ఫేమస్ అయిన ‘పాళమ్ పూరీ’ని మాత్రం బాగా ఎంజాయ్ చేశానంటూ సరదాగా చెప్పడం అభిమానులను ఆకట్టుకుంటోంది. అలాగే బాల్కనీలో నిలబడి ప్రకృతి అందాలను ఆస్వాదిస్తున్న కొన్ని ఫొటోలను కూడా రష్మిక ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశారు. ఆ ఫొటోల్లో ఆమె చాలా నేచురల్‌గా కనిపించడంతో అభిమానులు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇక ‘మైసా’ సినిమా విషయానికి వస్తే.. దర్శకుడు రవీంద్ర పుల్లే తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో రష్మిక పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. ముఖ్యంగా హై ఆక్టేన్ యాక్షన్ సన్నివేశాలు సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని టాక్ వినిపిస్తోంది. ఈ సినిమా కోసం రష్మిక ఇప్పటికే థాయ్‌లాండ్‌లోని బ్యాంకాక్‌లో ప్రత్యేక యాక్షన్ ట్రైనింగ్ కూడా తీసుకున్నట్లు తెలిసింది. తాజాగా కేరళలో జరిగిన షెడ్యూల్‌లో కీలకమైన స్టంట్స్‌ను చిత్రీకరించినట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి. షెడ్యూల్ పూర్తైన సందర్భంగా యూనిట్ సభ్యులతో కలిసి తీసుకున్న వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేసిన రష్మిక.. “ఇంత కష్టపడి పనిచేసిన నా టీమ్‌కు థ్యాంక్యూ.. త్వరలో మళ్లీ సెట్స్‌లో కలుద్దాం” అంటూ ఎమోషనల్‌గా స్పందించారు.

# హీరో ఇష్యూ మానసికంగా నన్ను ఇబ్బంది పెట్టింది.. చాలా బాధ పడ్డాను..



నిత్యా మీనన్ కు ఉండే క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషలలో దాదాపు 50కి పైగా సినిమాల్లో నటించి తనదైన ముద్ర వేశారు. 2011లో వచ్చిన ‘అలా మొదలైంది’ సినిమాతో టాలీవుడ్‌లోకి అరంగేట్రం చేసి మొదటి చిత్రంతోనే బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకున్నారు. ఆ తర్వాత ‘ఇష్క్’, ‘గుండెజారి గల్లంతయ్యిందే’, ‘మళ్లీ మళ్లీ ఇది రాని రోజు’, ‘సన్నాఫ్ సత్యమూర్తి’, ‘జనతా గ్యారేజ్’ ‘భీమ్లా నాయక్’ వంటి సినిమాలతో సూపర్ హిట్ అందుకుంది. ప్రస్తుతం తమిళం, మలయాళంలో బ్యాక్ టూ బ్యాక్ సినిమాలు చేస్తూ బిజీగా ఉంటుంది. అయితే గతంలో ఓ ఇంటర్వ్యూలో నిత్యా మీనన్ మాట్లాడుతూ ఓ హీరో ఇష్యూ కారణంగా తాను చాలా బాధపడ్డానని అన్నారు. నిత్యా మీనన్ కెరీర్ ఆరంభంలో ఒక జర్నలిస్ట్ అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ “ప్రభాస్ ఎవరు?” అని అడగడం అప్పట్లో పెద్ద చర్చకు దారితీసింది. ఈ విషయంపై ఆమె క్లారిటీ ఇస్తూ, ఆ సమయంలో తాను చాలా అమాయకంగా ఉండేదాన్నని, కేవలం ఆ ఒక్క మాటను పట్టుకుని తనను చాలా ఇబ్బంది పెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. తన నిజాయితీని, అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని కొంతమంది ఆ విషయాన్ని పెద్దది చేశారని ఆమె పేర్కొన్నారు. ఆ సంఘటన తర్వాతే అందరి దగ్గర నిజాయితీగా ఉండకూడదని, కొన్నిసార్లు ‘డిప్లొమాటిక్’గా వ్యవహరించడం అవసరమని తాను నేర్చుకున్నానని నిత్య చెప్పారు. “ప్రతి ఒక్కరూ నా నిజాయితీకి అర్హులు కారు” అని ఆ ఇష్యూ ద్వారా తనకు అర్థమైందని, ఆ తర్వాతే తాను లోకజ్ఞానాన్ని పెంచుకున్నానని వివరించారు. ప్రభాస్ ఇష్యూ కారణంగా తాను మానసికంగా ఇబ్బంది పడ్డానని అన్నారు. అలాగే తన గురించి వచ్చిన ట్రోల్స్ పై స్పందిస్తూ.. దాదాపు రెండు సంవత్సరాల పాటు సినిమాలకు దూరంగా ఉండి, తనను తాను తెలుసుకోవడానికి ప్రయత్నించానని, ఆ సమయంలో కొన్ని ఫేక్ ఫోటోలు సృష్టించి తనను మానసికంగా కృంగదీసే ప్రయత్నం చేశారని ఆమె తెలిపారు. కొన్ని ఘటనలు తన జీవితంలో ఒక పెద్ద పాఠం నేర్పిందని, అప్పటి నుండి తాను మనుషులను అంచనా వేయడంలో చాలా మారానని నిత్యా మీనన్ ఈ ఇంటర్వ్యూలో స్పష్టం చేశారు.



# విరోష్ జంట.. సోషల్ మీడియాలో సరికొత్త రికార్డ్

ఈ ఏడాది పెళ్లిబంధంలోకి అడుగుపెట్టిన జంట విజయ్– రష్మిక. కొన్నేళ్లుగా డేటింగ్ ఉన్న వీరిద్దరు ఉదయ్‌పూర్ వేదికగా ఒక్కటయ్యారు. అత్యంత సన్నిహితులు, కుటుంబ సభ్యుల సమక్షంలో పెళ్లిబంధంలోకి అడుగుపెట్టారు. ఆ తర్వాత హైదరాబాద్‌లో టాలీవుడ్ సినీ ప్రముఖుల కోసం గ్రాండ్ రిసెప్షన్ ఈవెంట్ నిర్వహించారు. అయితే విరోష్ జంటగా క్రేజ్ తెచ్చుకున్న వీరిద్దరు ఓ యాడ్ ప్రమోట్ చేశారు. ప్రముఖ ఎయిర్ బీఎన్ బీ కపుల్ యాడ్‌లో పాల్గొన్నారు. దీనికి ఏకంగా 9.1 మిలియన్ లైక్స్ వచ్చాయి. దీంతో ఇన్‌స్టాలో మరో గ్లోబల్ రికార్డ్ క్రియేట్ జంటగా విరోష్ జోడీ నిలిచింది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక యాడ్‌కు వరల్డ్ వైడ్‌గా వచ్చిన రెండో అత్యధిక లైక్స్ ఇవే కావడం విశేషం. దీంతో విజయ్– రష్మిక ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు. ఇక సినిమాల విషయానికొస్తే ప్రస్తుతం వీరిద్దరు జంటగా రణబాలిలో కనిపించనున్నారు.

**మొదటి ప్లేస్ కూడా వీరిదే..**

ఈ జాబితాలో మొదటి స్థానం రికార్డ్ సైతం వీరిదే కావడం గమనార్హం. గతంలో వీరిద్దరూ కలిసి చేసిన మాన్యవార్ అనే వెడ్డింగ్ యాడ్ 11.5 మిలియన్లకు పైగా లైక్స్ సాధించి అగ్రస్థానంలో నిలిచింది. దీనికి తోడు 104 మిలియన్ల వ్యూస్ రావడం విశేషం. ప్రముఖ దిగ్గజాలు మెస్సీ, క్రిస్టియానో రొనాల్డో వంటి గ్లోబల్ ఐకాన్స్ కలిసి చేసిన ఇంటర్నేషనల్ బ్రాండ్ యాడ్స్‌కు మించిన ఆదరణ విరోష్ జంటకు అందరినీ షాకింగ్‌కు గురి చేస్తోంది.

# నాగబాబు మేము‘కాప్’లం ట్రైలర్ వచ్చేసింది



జీ5 ఎప్పటికప్పుడు వైవిధ్యమైన కంటెంట్‌తో ప్రేక్షకులను మెప్పిస్తోన్న సంగతి తెలిసిందే. ఇప్పుడు మరో డిఫరెంట్ వెబ్ సిరీస్‌తో ఆడియెన్స్‌ను అలరించటానికి సిద్ధమైంది. అదే “మేము‘కాప్’లం”. కొన్నాళ్ల నుంచి ఈ సిరీస్ టైటిల్ దగ్గర నుంచి ప్రతీ విషయంలోనూ క్యూరియాసిటీని పెంచుతోంది. మే 22 నుంచి ఈ సిరీస్ జీ5లో స్ట్రీమింగ్ కానుంది. ఈ నేపథ్యంలో ఈ సిరీస్‌పై మరింత ఆసక్తిని పెంచేలా “మేము‘కాప్’లం” ట్రైలర్‌ను విడుదల చేశారు. ట్రైలర్‌ను గమనిస్తే.. మహదేవపట్నం అనే ప్రాంతంలో కథ మొదలవుతుంది. అయ్యగారు వారసుడొచ్చాడండోయ్.. అని పాలేరు అని అరిచి మరి చెబుతాడు. అప్పుడు గజపతిరాజు పాత్రలో నటించిన నాగబాబు ఆనందపడతాడు. సలార్‌రాజు తన వారసుడు అని ప్రకటిస్తాడు. అయితే అనుకోకుండా ఆ సలార్ రాజు కనిపించకుండా పోతాడు. దీంతో ఊరంతా గందరగోళంలో పడుతుంది. ఇంతకీ సలార్ రాజు ఎవరో కాదు.. కోళ్ల పందెల్లో పాల్గొనాల్సిన కోడిపుంజు. దీన్ని వెతకటానికి ఇద్దరు పోలీసులు(గెటప్ శీను, రవితేజ నన్నిమల) ఊళ్లోకి వస్తారు. సలార్ రాజు కనిపించకపోవటం వల్ల..ఎవరికి లాభం అనే కోణంలో పోలీసులు అన్వేషిస్తుంటారు. అయితే వారికి ఊళ్లో మరో సమస్య కనిపిస్తుంది. దీంతో వాళ్లు కొత్త సమస్య నుంచి ఊరిని బయటపడేయటానికి ప్రయత్నిస్తారు. ఇంతకీ మహదేవపట్నంలోని ప్రధాన సమస్య ఏంటి? పోలీసులు దాన్ని ఎలా పరిష్కరిస్తారు. అసలు ఇంతకీ సలార్ రాజు దొరికాడా? లేదా? అనే విషయాలు తెలియాలంటే మే 22న జీ5లో స్ట్రీమింగ్ కానున్న “మేము‘కాప్’లం” వెబ్ సిరీస్ చూడాల్సిందేనంటున్నారు మేకర్స్.

నాగబాబు ప్రధాన పాత్రలో నటించిన “మేము ‘కాప్’లం” సిరీస్‌ను రా ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై బి.వి.ఎస్. రవి, కౌముది కె నేమాని నిర్మాతలుగా ప్రదీప్ మద్దాలి క్రియేటివ్‌తో కలిసి రూపొందింది. ‘వికటకవి’ డైరెక్టర్ ప్రదీప్ మద్దాలి దర్శకత్వం వహిస్తున్నారు. శోభన్ చిట్టుప్రోలు కథను అందించారు. గెటప్ శ్రీను, రవితేజ నన్నిమల కీలక పాత్రల్లో నటించారు. కామెడీ, మిస్టరీ కలయికగా అందరినీ ఆకట్టుకునే కథాంశంతో..గ్రామీణ నేపథ్యంలో, అక్కడి రోజువారీ జీవితం, స్థానిక రాజకీయాలు, ఊహించని గందరగోళం..ఇలా అన్నీ కలగలిపిన ఆసక్తికరమైన కథతో ఈ సిరీస్ తెరకెక్కింది.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com